

బీఆర్ఎస్ పార్టీలో చేరిన బుడగజంగాలు

నవ తెలంగాణ- గజ్వేల్

ఉమ్మడి కొండపాక కుకునూర్‌పల్లి, చిన్న కిష్టాపూర్ గ్రామానికి చెందిన బుడగ జంగాల నాయకులు, యువకులు, కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు సిరిగిరి నాగమ్మ, యూత్ అధ్యక్షుడు శేఖర్ చిన్న కిష్టపూర్ గ్రామ సర్పంచ్ కనకయ్య, కొండపోచమ్మ డైరెక్టర్ లక్ష్మణ్ రాజు ఆధ్వర్యంలో ఆదివారం గజ్వేల్‌లోని సీఎం మినీ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరినవారు అంజయ్య, ఉపేందర్, చంద్రయ్య, రవీందర్,సత్తయ్య, శంకరయ్య, కనకయ్య కిష్టయ్య, రాజు, దశరథం సాయిలు,, కరుణాకర్, రవికుమార్, కనకరాజు, కుమార్, రూపేష్, ఐలయ్య, తదితరులు ఉన్నారు.

కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కనకయ్య, కొండపోచమ్మ డైరెక్టర్ లక్ష్మణ రాజు, అహ్మద్ ఉప సర్పంచ్ రాజీ రెడ్డి, నరేందర్ రెడ్డి బ్రమ్మ చారి, యాదగిరి, లింగాల బాలరాజు, బలనార్సు, సత్తయ్య, బైరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

1

నవతెలంగాణ

సోమవారం 7 ఆగస్టు 2023

పేదలకు అత్యాధునిక వైద్యం

- సిద్దిపేట జిల్లాకు 15 నూతన వాహనాలు
- నూతన అంబులెన్స్ వాహనాలు జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు





నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఆత్మబంధువులైన పేద ప్రజలకు కష్టాలు తీరాయి. పేదలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశ పెట్టారని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు చెప్పారు. పేదలకు స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించి జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని వైద్య ఆరోగ్య మంత్రి హరీశ్ రావు తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రజారోగ్యాన్ని పట్టించుకోలేదని, ప్రభుత్వం కల్పించిన వైద్య సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేట రంగనాయక సాగర్ పై అత్యవసర వైద్య సేవల కోసం నూతన అంబులెన్స్ వాహనాలను జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, డీఎంహెచ్‌ఓ డాక్టర్ కాశీనాథ్‌తో కలిసి ఆదివారం ఉదయం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాకు అత్యాధునిక టెక్నాలజీతో పాటు రోగికి తక్షణ వైద్య సదుపాయాలు అందే పరికరాలతో కూడిన 15 నూతన వాహనాలు కేటాయించినట్లు తెలిపారు. కొత్త వాహనాల్లో జీపీఎస్ ద్వారా బాధితులు ఫోన్ చేయగానే కొన్ని సెకన్లలో వారి ఫోనుకు 108 అంబులెన్స్ లొకేషన్ వస్తుందని, దీంతో వాహనం ఎక్కడ ఉన్నదో, ఎంత సమయం పడుతుందో తెలుస్తుందని, ఈ విధానం త్వరలోనే అమలు కానున్నదని తెలిపారు. అమ్మకు అండగా 102 అమ్మఒడి వాహనాలు ఉండనున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీలు, బాలింతలకు ఆసరాగా నిలుస్తాయని తెలిపారు. ఐదు నెలలు నిండిన వారికి ఏఎన్ సీ 1, 2, 3, 4 వరకూ, కాన్పు తర్వాత యేడాది వరకూ ఇంటి నుంచి ఆసుపత్రికి చేరవేస్తున్నాయని, స్థానికంగా ఉన్న ఆశా కార్యకర్తలు సమన్వయంతో సాయం అందిస్తున్నట్లు, ఇప్పటి దాక కేవలం 12 గంటలు మాత్రమే ఈ వాహన సేవలు ఉండేవని, ఈ నెల నుంచి 24 గంటలు అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని పీహెచ్ సీ, సీహెచ్సీ, ప్రాంతీయ, మాతాశిశు సంరక్షణ కేంద్ర ఆవరణలో ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయని, ఫోన్ రాగానే పైలట్లు సంబంధిత ఇళ్లకు వెళ్లి గర్భిణీలు, బాలింతలను ఆసుపత్రికి వెంటనే తీసుకువస్తారని, రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదురవకుండా ఉండేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 16 వాహనాలు 108 ద్వారా సేవలు అందిస్తున్నామని, వాటిలో సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 2, హుస్నాబాద్ లో 2, గజ్వేల్ లో 2, ములుగు 1, జగదేవ్ పూర్ 1, దౌల్తాబాద్ 1, దుబ్బాక 1, భూంపల్లి చిట్టాపూర్ 1, చిన్నకోడూర్ 1, కొండపాక 1, చేర్యాల 1, నంగునూరు 1, బెజ్జంకి 1 వాహనం ద్వారా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అయితే వీటిలో 6 వాహనాలు పాడై రిపేర్లకు గురైన వాటి స్థానంలో కొత్త వాటితో పాటు మరో 2 నూతన వాహనాలు కేటాయించినట్లు తెలిపారు. నూతన వాహనాలను గుర్రాలగొంది, కోహెడ ప్రాంతాలకు కేటాయించినట్లు తెలిపారు. అలాగే 8 అమ్మఒడి-102 వాహనాలు ఉండగా మరమ్మత్తులకు గురై ఉన్న వాటి 6 వాహనాల స్థానంలో కొత్తవి కేటాయించినట్లు, వాటిలో సిద్దిపేటలో 3, గజ్వేల్ 2, చేర్యాల 1, దుబ్బాక 1, హుస్నాబాద్ 1 వాహనాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు సేవలు అందించనున్నామని తెలిపారు. జిల్లాకు రెండు పాస్ట్ సర్వీస్ సేవలు అందించే వాహనాలు-పార్థివ దేహాలు తరలించే వాహనం 2 ఉండగా ఇవి గజ్వేల్ 1, సిద్దిపేటలో 1 సేవలు అందిస్తున్నాయని, వీటికి తోడుగా మరో నూతన ఎఫ్ హెచ్ఎస్ వాహనాన్ని సిద్దిపేటకు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం అన్నీ కలుపుకుని 29 వాహనాల ద్వారా జిల్లాలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తాం

మంత్రి కేటీఆర్ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తామని, తన జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, రాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలో ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ముస్తాబాద్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి మంత్రి హరీశ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సార్ సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ఆచార్యుని ఆశయాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఆయన మన మధ్య లేనప్పటికీ అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యం చేరేందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని జయశంకర్ సార్ ఎప్పుడూ అనేవారని చెప్పారు. నేడు కాళేశ్వరం జలాలతో తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా చేసుకున్నామని, నిధుల్లో దేశంలోనే ధనిక రాష్ట్రంగా, దేశాన్ని సాదుతున్న మొదటి 5 రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని, దేశ ఆర్థిక వ్యవస్థకు రాష్ట్రం ఊతమిస్తున్నదని చెప్పారు. నియామకాల్లో లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని, మరో 80 వేల ఉద్యోగాల నియామక ప్రక్రియ కొనసాగుతున్నదని తెలిపారు. ఆచార్యుని కలలు కన్న నిజం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని వెల్లడించారు. ఇప్పుడు ఆయన ఉంటే ఎంతో సంతోష పడేవారనన్నారని చెప్పారు. జయశంకర్ సార్ బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు చేదోడువాదోడుగా ఉండేవారని, ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో సూచనలు, సలహాలు అందించారని గుర్తు చేశారు. 2009 డిసెంబర్ 9న అర్ధరాత్రి వచ్చిన ప్రకటనను స్వయంగా రాసి కేంద్ర హోంశాఖకు పంపించారని తెలిపారు. ప్రధాన మంత్రులకు, రాష్ట్రపతికి వినతిపత్రం ఇవ్వాలన్నా, శ్రీ కృష్ణ కమిటీకి తెలంగాణ ఎందుకు ఇవ్వాలో చెప్పాలన్నా ప్రతి అంశంలో జయశంకర్ సార్ ఉన్నారన్నారు. వారికి ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని, ఆయన పేరుతో భూపాలపల్లి జిల్లాకు జయశంకర్ జిల్లాగా పేరు మార్చు కున్నామని చెప్పారు. అదేవిధంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆచార్య జయశంకర్ వర్సిటీగా నామకరణం చేశామన్నారు.

'క్విట్ ఇండియా' స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

- ఆగస్ట్ 9,10 తేదీల్లోని మహాపడావ్‌ను విజయవంతం చేయాలి
- కార్మిక సంఘాల పిలుపు



నవతెలంగాణ-సంగారెడ్డి

'క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం' అని.. 9 ఏండ్ల మోడీ ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఈనెల 9,10 తేదీల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న మహాపడావ్‌ను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల పిలుపునిచ్చాయి. సంగారెడ్డిలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఆదివారం కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి. ప్రసాద్, ఐఎన్‌టీ యూసీ జిల్లా కార్యదర్శి జి.సుందర్ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బీజేపీ ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్న దని ఆరోపించారు. జాతీయ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌవుకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదన్నారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డీ విరిచిందని మండిపడ్డారు. పార్లమెంటులో తనకున్న మంద బలంతో మూడు రైతు వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా ఆమోదించుకున్నప్పటికీ దేశవ్యాప్తంగా కార్మిక కర్షక ఉద్యమంతో ఆ చట్టాలను ఉపసంహరించుకున్నదన్నారు. అయినప్పటికీ 2015లో నరేంద్ర మోడీ పార్లమెంట్లో ఇచ్చిన కనీస మద్దతు ద్వారా హామీ నేటికీ అమలు కాలేదన్నారు. రైతన్న అనుకూల ప్రభుత్వమని గొప్పలు చెప్పే బీజేపీ ప్రభుత్వం రైతన్నల గురించి మాట్లాడే నైతిక హక్కును కోల్పోయిందన్నారు. 2023- 24 కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి హెరుత్పత్తులకు సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందన్నారు. ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలతో ఉక్కుపాదం మోపిందన్నారు. రాజ్యాంగబద్ధంగా పౌరుల కున్న ప్రాథమిక హక్కులను సైతం పాతరేస్తున్నదన్నారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి,అసమానతలు, ఆరోగ్య సంరక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోపోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలను క్రూరంగా అమలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ 4 కొత్త లేబర్ కోడ్‌లతో కార్మిక వర్గం తిరిగి బానిసత్వంలోకి నెట్టబడుతుందన్నారు. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు అప్పజెప్పున్నది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి 4 బొగ్గు గనులను వేలం వేసిందన్నారు. హైదరాబాదులో కేంద్రీకతమైన బీడీఎల్, బిహెచ్ఈఎల్, మిథాన్ లాంటి సంస్థలతో 25 నుండి 50శాతం దాకా వాటాలను అమ్మేసిందన్నారు. కార్మికులు మధ్యతరగతిలో అత్యధికులు పాలసీదారులుగా ఉన్న ఎల్ఐసిలో లక్ష కోట్ల రూపాయలు వాటలు అమ్మేందుకు తెగ బడిందన్నారు. ఇలాంటి ప్రజా, కార్మిక వ్యతిరేక మోడీ విధానాలను నిరసిస్తూ సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ఈనెల 9, 10 తేదీల్లో జరిగే మహా పడావ్ కార్యక్రమ ంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, ఏఐటీయూసీ, ఐఎన్టియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

- సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ప్రజ సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజలకు వెన్నంటి ఉంటామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో సీపీఐని ప్రతి ఇంటింటికి తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో గ్రామపంచాయతీ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.8 వేలు ఇస్తున్నామని చెప్పారని, వాస్తవానికి ఒక్కొక్క సిబ్బందికి రూ.5 వేలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రానికి పారిశుద్ధ్యం మీద అవార్డులు వస్తున్నాయని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్ ,వివిధ మండల కార్యదర్శులు కొమ్ముల భాస్కర్, ముంజ గోపి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేష్, జాగీర్ సత్యనారాయణ, కనుకుట్ల శంకర్, కొయడ సృజన్ కుమార్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, అయిలేని మల్లారెడ్డి,బూడిద సదశివ తదితరులు పాల్గొన్నారు.

హాఫ్ మారథాన్ సక్సెస్

- రంగనాయక సాగర్ పై పరుగుల సందడి
- వేలాదిగా పాల్గొన్న ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, రన్నింగ్ ప్రియులు
- హాఫ్ మారథాన్‌ను ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు



నవ తెలంగాణ సిద్దిపేట, అర్బన్

సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన హాఫ్ మారథాన్ కార్యక్రమం విజయవంతమైంది. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక కృషితో చేపట్టిన హాఫ్ మారథాన్ కార్యక్రమం సక్సెస్ కావడం, వేలాది మంది రన్నింగ్ ప్రియులు, విద్యార్థులు, ఉపాధ్యాయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ఇతరులు భారీ సంఖ్యలో పాల్గొనడంపై నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేటలో ప్రయోగాత్మకంగా చేపట్టిన హాఫ్ మారథాన్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఆదివారం ఉదయం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హాఫ్ మారథాన్ కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. హాఫ్ మారథాన్ లో పాల్గొన్న వారందరూ నిర్దేశించిన మార్గంలో రన్నింగ్ చేసి రంగనాయక సాగర్ ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. 5కే, 10కే రన్ ని ప్రాజెక్టు పైనే నిర్వహించగా, 21.1 కే ను సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి రంగనాయక సాగర్ ప్రాజెక్టు వరకు కొనసాగింది. అనంతరం రంగనాయక సాగర్ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. సిద్దిపేట పరుగుల సందడిగా మారిందన్నారు. సరికొత్త కార్యక్రమానికి వేదికైందన్నారు. క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వేదికగా మారిందని చెప్పారు. సిద్దిపేట సరికొత్త ఆవిష్కరణ హాఫ్ మారథాన్ అని తెలిపారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన పట్టణాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాల స్ఫూర్తితో ముందుకు పోతున్నామన్నారు. పట్టణంలో అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో స్విమ్మింగ్ పోటీలు, వాలీబాల్, ఫుట్‌బాల్ పోటీల సెలెక్షన్స్‌కు, క్రికెట్ సెలెక్షన్స్ జరిగాయని చెప్పారు. జాతీయ స్థాయిలో హ్యాండ్‌బాల్ పోటీలకు సిద్దిపేట వేదికైందని వెల్లడించారు. రంగనాయక సాగర్ వేదికగా రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలు జరిగాయని, నేడు సిద్దిపేట నుంచి మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి చెప్పారు. ప్రతీరంగంలో పట్టణం ఆదర్శంగా నిలవాలని, ప్రతిఒక్కరికి స్ఫూర్తి చాటాలన్నదే తన తపన అని వెల్లడించారు. కాగా, హాఫ్ మారథాన్ కార్యక్రమం నిర్వహించాలని అనుకున్నప్పుడే అద్భుతమైన స్పందన వచ్చిందని, ఇది ఆరంభం మాత్రమేనని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు. రన్నింగ్ అనేది మన దినచర్యలో ఒక భాగం కావాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉండేందుకు ఈ రన్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఏడాది హాఫ్ మారథాన్ రన్ నిర్వహిస్తామని చెప్పారు. ప్లాస్టిక్ రహిత హాఫ్ మారథాన్ నిర్వహించడం మొదటి సారని వెల్లడించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు.

సిద్దిపేట బ్రాండ్ అంబాసిడర్స్‌కు సన్మానం

సిద్దిపేట హాఫ్ మారథాన్ బ్రాండ్ అంబాసిడర్స్ తాడూరి శ్రీకాంత్, డా.నాగ లక్ష్మిలను మంత్రి హరీశ్‌రావు సన్మానించారు. వీరిద్దరు హాఫ్ మారథాన్‌కు అద్భుతమైన ప్రచారకులుగా నిలిచారని, ఎంతో మందిలో స్ఫూర్తి నింపారని కొనియాడారు. హైదరాబాద్ నేచర్ క్యూర్ హాస్పిటల్ డాక్టర్ ఎం.నాగలక్ష్మి 56 సంవత్సరాల వయసులోనూ సిద్దిపేటలో ఆగస్టు 6న నిర్వహించే హాఫ్ మారతాన్ రన్ మద్దతుగా హైదరాబాదు నుంచి రంగనాయక సాగర్ ప్రాజెక్టు వరకు 100 కె సైక్లింగ్ చేసుకుంటూ వచ్చి మహిళలలో మంచి స్ఫూర్తిని నింపారన్నారు. సిద్దిపేట జిల్లా వాస్తవ్యుడు శ్రీకాంత్ తాడూరి గారు సిద్దిపేట హాఫ్ మారతాన్ రన్ మద్దతుగా సికింద్రాబాద్ నుండి తన మిత్రబృందంతో కలిసి రంగనాయక సాగర్ వరకు100 కె రన్ చేసుకుంటూ వచ్చి యువకులలో మరింత ఉత్సవాన్ని నింపారని కొనియాడారు.హాఫ్ మారథాన్ విజయవంతానికి కృషి చేసిన సీపీ శ్వేతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సీపీ శ్వేత, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, పర్యావరణ ప్రేమికురాలు డా. శాంతి, ఎంపీపీ మాణిక్య రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నాయకులు పాల సాయిరాం, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ ఆధునీకరణ అభినందనీయం





- జహీరాబాద్ ఎంపీ బీ.బీ పాటిల్
- ఇంకా పెండింగ్‌లోనే అనేక ప్రతిపాదనలు
- వాటిని కూడా పరిష్కరించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

కేంద్ర ప్రభుత్వం జహీరాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు చర్యలు చేపట్టడం అభినందనీయం అని ఎంపీ బీ.బీ పాటిల్ అన్నారు. జహీరాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమాశవానికి ఎంపీ బీ.బీ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జహీరాబాద్ రైల్వే స్టేషన్ అభివద్ధికి రూ.24.4 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. అయినప్పటికీ ఇంకా ఎన్నో ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జహీరాబాద్ రైల్వే లైన్ డబుల్ చేయడం, ప్లాట్ ఫామ్‌ల పెంపుదల, సదాశివపేట, జహీరాబాద్, సంగారెడ్డిని కలుపుతూ అదనపు రైల్వేలైన్ వేయడం, జహీరాబాద్ రైల్వేలైన్ విద్యుద్దీకరణ లాంటి వాటికి అనేక ప్రతిపాదనలు పంపినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. కాగా జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో ఇంకా ఎన్నో అదనపు సౌకర్యాలు లభిస్తాయన్నారు. ఫ్రీ వైఫైతో పాటు ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్ మాట్లాడుతూ.. జహీరాబాద్ రైల్వే స్టేషన్‌ను ఎంపిక చేయడం ఎంతో అభినందించేదగ్గ విషయమన్నారు. బీజేపీ నాయకులు జైపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ.. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ప్రతిపాదించిన వెంటనే జహీరాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరించేందుకు ప్రభుత్వం ఎంపిక చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. పార్టీలకతీతంగా తమ ప్రభుత్వం, ప్రధాని మోడీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని.. దానికి నిదర్శనమే జహీరాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికరణకు నిధులు కేటాయింపు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్.చేర్మెన్ మంజూశ్రీ జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం, కాశినాథ్, ఆత్మా కమిటీ చేర్మెన్ పెంటారెడ్డి, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, మహ్మద్ యూసుఫ్, మహ్మద్ షరీఫ్, సుధీర్, రాజనర్సింహ, ఎస్.గోపాల్, పి.జి. ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లికి తహసీల్దార్ నియామకమెప్పుడో?



నవతెలంగాణ-వట్‌పల్లి

గత మూడు నెలల నుంచి వట్‌పల్లి తహసీల్దార్ కుర్చీ ఖాళీగా ఉంటున్నది. దీంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలు పరిష్కారానికి కార్యాలయం చుట్టూ తిరుగుతూ నానా అవస్థలు పడుతున్నారు. గతంలో వట్‌పల్లి తహసీల్దారుగా విధులు నిర్వహించిన రాధాబాయ్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లింది. దీంతో డిప్యూటీ తహసీల్దార్ శంబిరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. కాగా ఇప్పటివరకు నూతన మండలానికి నూతన తహసీల్దారును నియమించలేదు. దీంతో సమస్యలు కుప్పలు తెప్పలుగా మిగిలిపోతున్నాయి. కార్యాలయంలో 9 మంది అధికారులకు గాను ఆరుగురు బదిలీపై వెళ్లగా.. ముగ్గురే మిగిలారు. ఆ ముగ్గురిలోనూ వారం క్రితం వచ్చిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మూడు రోజులు మాత్రమే కార్యాలయానికి వచ్చి.. మిగతా మూడు రోజులు వివిధ కారణాలను చూపి విధులకు హాజరు కాలేకపోయారు. జూనియర్ అసిస్టెంట్ వివిధ పనుల మీద ఆర్డీవో కార్యాలయానికి వెళ్తుంటారు. ఇక మిగిలింది డిప్యూటీ తహసిల్దార్ ఒకరు మాత్రమే. దీంతో కార్యాలయ పనులన్నింటిని తనొక్కడే చేయడం కష్టంగా మారుతున్నది. ఒకపక్క రిజిస్ట్రేషన్ బాధ్యతలు చూస్తూ, భూ సమస్యల మీద వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చినవారికి సమాధానం చెప్పడం ఆయనకు ఇబ్బందిగా మారుతున్నది. రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయని మండల ప్రజలు వాపోతున్నారు. బదిలీపై వెళ్లిన అధికారుల స్థానాల్లో మరొకరు వస్తే తప్పా రిలీవ్ చేయకూడదని.. అలా కాకుండా కొందరు అధికారులు తమకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తమకు అనుకూలమైన చోటుకు వెళ్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అందుకే వట్టిపల్లి తాసిల్దార్ కార్యాలయానికి అధికారులు రావడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. బదిలీపై వెళ్లిన అధికారుల స్థానాల్లో సిబ్బందిని నియమించకపోవడంతోనే సమస్యలు పేరుకు పోతున్నాయని.. సమస్యల పరిష్కారానికి అధికారులు కషి చేయాలని పలువురు కోరుతున్నారు

తహసీల్దార్‌ను నియమించాలి



అధికారులు లేక భూ సంబంధంమైన సమస్యలు పరిష్కారం కావడం లేదు. రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించాలి.

- మహిళా రైతు, దరఖాస్తుపల్లి

గద్దర్ మృతికి సీపీఐ(ఎం) సంతాపం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

విప్లవ కవి, రచయిత, ప్రజా గాయకుడు గద్దర్ అలియాస్ విఠల్‌రావు గుండెకు సంబంధించిన సమస్యలతో హాస్పిటల్‌లో చేరి చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందారు. గద్దర్ మరణం పట్ల సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ సంతాపం ప్రకటించింది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాజన పాదయాత్ర సందర్భంగా జరిగిన అనేక సభలలో ఆయన పాల్గొని ప్రజా ఉద్యమాలకు మద్దతిచ్చారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల కోసం అనేక పాటలు రాయడంతో పాటు తన ఆటాపాట ద్వారా ప్రజా యుద్ధనౌకగా పేరుపొందారని గుర్తు చేశారు. ఆయనపై హత్యాయత్నం సందర్భంగా ఇప్పటికీ వెన్నెముకలో తూటా ఉన్నా ఖాతరు చేయకుండా ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై తన గళాన్ని వినిపించారని తెలిపారు. నిజాం నవాబు దాష్టీకాలను ఎండగడుతూ ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిన బండెనక బండి కట్టి 16 బండ్లు కట్టి.. అనే పాట నేటికీ చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆయన వేషధారణ ప్రజలను ఆకర్షించేదన్నారు. ప్రభుత్వం, మావోయిస్టుల మధ్య జరిగిన శాంతిచర్చలలో కీలకపాత్ర పోషించారన్నారు. గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. గద్దర్ మృతి పట్ల కేవీపీఎస్ ప్రగాఢ సంతాపం తెలియజేసిందన్నారు. బాల్య దశ నుంచి తుది శ్వాస వరకు కష్టజీవుల తరఫున కాళ్లకు గజ్జలు కట్టి గొంతు ఎత్తి ఆలపించిన ప్రముఖ ప్రజా గాయకుడు రచయిత, కవి, గుమ్మడి విఠల్‌రావు అలియాస్ గద్దర్ మరణం సామాజిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఆదివారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం గద్దర్ మృతికి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజలను గద్దర్ తన గానంతో చైతన్య పరిచిన గొప్ప నాయకుడని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువ మంది ప్రజలను ప్రభావితం చేసిన గొప్ప నాయకుడన్నారు. టీమాస్ ఉద్యమంలో ఆయన సుమారు 100 సభల్లో పాల్గొన్నారని చెప్పారు. మహాజన పాదయాత్ర ముగింపు బహిరంగ సభలో, కేవీపీఎస్ నిర్వహించిన ఆత్మగౌరవ యాత్రలో, పూలే అంబేద్కర్ జాతరల్లో ఆయనతో కలిసి పని చేశామని చెప్పారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా సభ్యులు దత్తు,దాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్, కార్యకర్తలు ప్రసాద్ చిరంజీవి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్ అన్నకు జోహార్లు

నవతెలంగాణ-అక్కన్నపేట

సుదీర్ఘకాలం విప్లవోద్యమం, ప్రజా ఉద్యమాలలో సాంస్కృతిక ఉద్యమాన్ని రగిలించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బుల్లెట్లను సైతం లెక్కచేయకుండా అలుపెరగని ప్రజా యుద్ధ పోరాట యోధుడు గద్దర్ అన్న మృతి అత్యంత విషాదకరమని బీఆర్ ఎస్ అక్కన్నపేట మండల యూత్ ఉపాధ్యక్షులు పాక సురేష్ అన్నారు. ఆదివారం గద్దర్ మృతికి సంతాపం తెలిపారు. తెలంగాణతో పాటు భారతదేశ వ్యాప్తంగా పేరుగాంచిన గద్దరన్న మృతి బాధాకరమన్నారు. కార్యక్రమంలో జేరిపోతుల అంజయ్య బొల్లి మల్లయ్య పల్లె రాజు గౌడ ఎల్లయ్య మెడవేని సారయ్య పాల్గొన్నారు.



గద్దర్ మృతి పట్ల టీపీటీఎఫ్ సంతాపం

నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రజా యుద్ధ నౌక గద్దర్ అనారోగ్యంతో మరణించడం పట్ల టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా కమిటీ సంతాపం వ్యక్తం చేసింది. ఆదివారం టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయేంద్రరెడ్డి, మల్లికార్జున్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జి.తిరుపతిరెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభులు పొన్నమల్ల రాములు మాట్లాడుతూ గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీవ్ర నష్టమన్నారు. కామ్రేడ్ గద్దర్ తెలంగాణ మలి దశ ఉద్యమ సమయంలో ప్రజలను చైతన్యం పరచడానికి అనేక ఉద్యమాలు నిర్వహించాడని తెలిపారు. గద్దర్ మరణం పేద బడుగు బహీనవర్గాలకు తీవ్ర నష్టమన్నారు.

గద్దర్ మరణం తీరనిలోటు

నవ తెలంగాణ మిరు దొడ్డి

పేదల పెన్నిధి ప్రజానౌక గద్దర్ మరణం తీరనిలోటని మిరుదొడ్డి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తుమ్మల బాలరాజు, ప్రజాసంఘాల నాయకుడు భిక్షపతి అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ప్రజానౌక గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా హక్కుల కోసం, ఉద్యమంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఆటపాటలతో ప్రజలను ఏకం చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నాయకుడు గద్దర్ అని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసిన నాయకుడు గద్దర్ అన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బ్రహ్మం, మద్దెల రాజేశం, ధార మల్లయ్య, రంగనమైన మల్లేశం, యాదగిరి పాల్గొన్నారు.





ఘనంగా స్నేహితుల దినోత్సవం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని హుస్నాబాద్ 1988 ఎస్ఎస్సి బ్యాచ్, అంతకపేట 1999 ఎస్ఎస్‌సికి చెందిన స్నేహితులు అందరూ ఆదివారం వేరువేరుగా హుస్నాబాద్‌లో స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న మాట్లాడుతూ చిన్ననాడు స్నేహం 50 ఏళ్ళ పైబడ్డ ఒకరికి ఒకరికి తోడుగా నిలుస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ స్నేహంతో నేటికీ ముందుకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే వినియోగదారుల ఫోరం మాజీ డైరెక్టర్ వడ్డేపల్లి వెంకటరమణ, ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకుడు గంగిశెట్టి మహేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అయితే శ్రీధర్, బండారి రామనారాయణ, పామర రవీందం పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-తొగుట

తోటి మిత్రడు అనారోగ్యంతో మృతి బాధాకరమని కాంగ్రెస్ నాయకులు పంది నర్సింలు, రాజులు అన్నారు. ఆదివారం మండలంలోని వెంక ట్రావుపేట గ్రామానికి చెందిన మద్ది స్వామి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తోటి మిత్రుని కుటుంబాన్ని పరామర్శించారు. రూ.16 వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని నేడు మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామ ని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్వామి తదితరులు ఉన్నారు.

చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో జయశంకర్ జయంతి..



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో దివంగత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాధన కోసం జయశంకర్ సార్ చేసిన పోరాటం, త్యాగాలను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతా సాయినాథ్, సీడీసీ చైర్మెన్ కసాల బుచ్చిరెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు , శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ లు మసూద్, పరుశురాం, అంజద్, నికిల్, పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బీబీ బాటిల్‌కు కృతజ్ఞతలు తెలిపిన లింగాయత్‌లు



నవతెలంగాణ-జహీరాబాద్

పార్లమెంట్ ఆవరణలో విశ్వగురు బసవేశ్వరుని విగ్రహ స్థాపనకు ఎంపీ బీబీ పాటిల్ చేసిన కృషి ఎంతో అభినందనీయమని స్థానిక లింగాయత్ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు రాజు షత్కార్, ఆర్.సుభాష్‌లు అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనం సెంట్రల్ విస్టా ఆవరణలో విశ్వగురు బసవేశ్వరుని కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ప్రధాని మోడీ, లోకసభ స్పీకర్ ఓం బిర్లాను జహీరాబాద్ నియోజకవర్గ ఎంపీ బీబీ పాటిల్ కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు. దీంతో మొత్తం లింగాయత్ సమాజం కార్యవర్గం ఎంపీ బీబీ పాటిల్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు అలాగే ధన్యవాదాలు తెలిపారు.



ఎమ్మెల్సీ సత్యనారాయణకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ఎమ్మెల్సీగా ఎన్నికైన కె.సత్యనారాయణను బొల్లారంలోని ఆయన నివాసంలో అంబేద్కర్‌నగర్ అధ్యక్షుడు వి.నగేష్ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ.. ఆయన మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. బొల్లారం అంబేద్కర్‌నగర్ కాలనీవాసులు రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి మధుసూదన్‌రెడ్డి, వెంకటరెడ్డి జయరాజ్ తదితరులున్నారు.



తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్

నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలంగాణ ఆవిర్భావానికి మూల కారణం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని.. ఆయన తెలంగాణ జాతిపత అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మండలం లోని చిట్కుల్ గ్రామంలో జయ శంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర సిద్ధాంతాన్ని రగిల్చిన మహనీ యుడన్నారు. ఆయన వల్లే తెలంగాణ ఉద్యమం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఉప్పెనలా ఎగిసిపడి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు నాంది పలికిందన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని అందరు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.



దళితబంధు పై నిరసన

నవతెలంగాణ-జిన్నారం

దళితబంధు పథకం తీరుపై మండల కేంద్రమైన జిన్నారంలో పలువురు దళితులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. జిన్నారంలోని అంబేద్క ర్ చౌరస్తా వద్ద బీజేపీ సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వంగేటి ప్రతాప్ రెడ్డి బృందం ఆధ్వర్యంలో దళితులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. దళిత బంధు కాస్త టీఆర్ఎస్ బంధుగా మారిందంటూ ఆరోపించారు. గ్రామంలోని దళి తులందరికీ దళితబంధు చెందాలి కానీ.. కొన్ని కుటుంబాలకు, బీఆర్ఎస్ అను కూల వర్గాలకు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అనంతరం జిన్నారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని ప్రతి గ్రామంలో అందరికీ దళిత బంధు అందేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు.

సోలక్‌పల్లి వాసుల ధర్నా..

తమ గ్రామంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బందు దక్కాలంటూ సోలక్ పల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జగన్ ఒడ్డి ఆధ్వర్యంలో పలువురు దళితులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జిన్నారం ఎంపీడీవో కార్యాలయం చేరుకుని తమ గ్రామానికి న్యాయం చేయాలంటూ దళితబంధు పథకంపై అధికారులకు వినతిపత్రం అందజేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో గల క్రషర్‌లో విధులు నిర్వహిస్తూ విద్యుద్ఘాతంతో నాగేష్ అనే వ్యక్తి ఇటీవలే మృతి చెందాడు. కాగా మృతుని కుటుంబాన్ని జహీరాబాద్ బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ సిద్దు రావణ్ ఆదివారం పరామర్శించి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి భార్య, పిల్లలకు ధైర్యం చెప్పి పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారి ఇల్లు పూర్తిగా శిథిలావస్థలకు చేరుకుందనినూతన ఇల్లు నిర్మాణానికి తనవంతు ప్రయత్నం చేస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కంకర క్రషర్లు, మైనింగ్లో పనిచేసే కూలీలకు కనీస భద్రత లేదని, సంబంధిత అధికారులు వీటిపై దృష్టి పెట్టాలని కోరారు. క్రషర్‌లల్లో పనిచేసే కార్మికులకు కనీస కార్మిక చట్టాన్ని అమలుపరచని, అధికారుల తీరుపై ఫైర్ అయ్యారు. ఈఎస్ఐ, పీఎఫ్ కనీస సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు బాబురావు, రాజు, యాదగిరి అరుణ్, మోజేష్, బన్నీ, చిన్న, గ్రామ మాజీ సర్పంచ్ శంకర్, గ్రామ పెద్దలు కేశన్న, మధు, యాదగిరి, సుధాకర్, సంగమేష్, కృష్ణ, మారుతి, అంజన్న, తుకారం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం




నవతెలంగాణ-సంగారెడ్డి

రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా సంగారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని సంగారెడ్డిలోని రెడ్ లాస్ హెూటల్లో ఘనంగా నిర్వహించారు. పాండు రంగం రోటరీ మిత్రులకు స్వీట్లు పంచారు. రోటరీ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, సెక్రటరీ కిషన్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ పూసల లింగాగౌడ్ మాట్లాడుతూ.. స్నేహితుల అనుబంధం గొప్పతనాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు గౌడ్, చంద్రశేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నారాయణఖేడ్

నాగిలిగిద్ద మండల కేవీపీఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు ఆధ్వర్యంలో కేవీపీఎస్ నాగిలిగిద్ద నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షులుగా శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా గైని శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతర పోరాడుతామన్నారు. తమపైన నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.



జంగంపేటలో గొర్రెల పంపిణీ

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని జంగంపేట గ్రామ గొల్ల కురుమలకు సంబంధిం చిన 12 యూనిట్లకు జంగంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం ఎంపీటీసీ వెంకటేశం గౌడ్, గ్రామ సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వావిలాల పీఏసీఎస్ చైర్మెన్ శంకర్ రెడ్డి, జిన్నారం వెటర్నరీ డాక్టర్ విశ్వ చైతన్య, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

వరద మాటున.. వ్యర్థం





- వర్షపు నీటిలో విచ్చలవిడిగా రసాయనాల విడుదల
- చెరువులు, కుంటలు కలుషితం
- మృత్యువాత పడుతున్న మత్స్య సంపద
- వ్యర్థాల పారబోతకు అడ్డుకట్ట వేయాలి : స్థానికుల వేడుకోలు

నవతెలంగాణ-జిన్నారం

చినుకు పడిందంటే సంతోషించాల్సిన రైతన్న.. తీవ్ర భయాందోళనకు గురవుతున్నాడు. వాగులు, వంకలు పారుతుంటే సంబురపడాల్సిన ప్రజలు.. ఆ నీటిలో దాగున్న కాలుష్య విషాన్ని చూసి భయపడుతున్నారు. వరద నీటి మాటున పరిశ్రమలు వదులుతున్న కాలుష్య వ్యర్థాలు.. చెరువులు, కుంటలను పూర్తిగా విషతుల్యం చేస్తున్నాయి. ఫలితంగా జీవరాశుల మనుగడ కష్టంగా మారుతున్నది. మత్స్యకారుల జీవనోపాధి దినదిన గండగా తయార వుతున్నది. గత కొన్నేండ్లుగా ఈ సమస్య జిన్నారం మండల ప్రజలకు కొరకరాని కొయ్యగా తయారైంది. ప్రజాప్ర తినిధులకు, పీసీబీ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా.. పరిశ్రమల వ్యర్థాల పారబోత మాత్రం ఆగడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూయించాలని స్థానికులు కోరుతున్నారు.

జిన్నారం మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన కాజిపల్లి అటవీ ప్రాంతంలో ఇటీవలే విచ్చలవిడిగా పరిశ్రమల కాలుష్య వ్యర్థ జలాలతో కూడిన డ్రమ్ములను వందల సంఖ్యలో పారబోశారు. అలాగే జిల్లెల్ల వాగులో విచ్చలవిడిగా కాలుష్యపు జలాలు ప్రవహించాయి. ఆర్డీవో అధికార బృందం కాజిపల్లి ప్రాంతాన్ని సందర్శించి.. కాలుష్య డ్రమ్ములు, జలాల పారబోత అంశాలపై ఆరా తీశారు. అయినప్పటికీ వర్షం మాటున గడ్డపోతారం, బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతాల్లోని వివిధ చోట్ల విచ్చల విడిగా వ్యర్థాలను వదులుతున్నారు. జిన్నారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రతినిధి బృందం ఉప సర్పంచ్ నీలం సంజీవ, మాజీ ఎంపీటీసీ అంతి రెడ్డి గారి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో చెరువు కుంటలు కలుషితం కాకుండా పరిశ్రమల వారు చర్యలు తీసుకోవాలంటూ బొంతపల్లి పారిశ్రామికవాడలోని వివిధ పరిశ్రమల్లో ఇటీవలే ప్రత్యేకంగా పర్యటించారు. జిన్నారం మండల ంలో 700 ఎకరాల ఆయకట్టు కలిగి ఉండి.. అతిపెద్దదైన రాయల చెరువును కాలుష్యం నుంచి రక్షించుకోవాలంటే పై భాగంలో ఉన్న పరిశ్రమల నుంచి కాలుష్యపు జలాలు చెరువులోకి రావద్దనే వారు ప్రధానంగా డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే బొంతపల్లిలోని గ్రానివల్స్ ఇండియా లిమిటెడ్, హెట్రో డ్రగ్స్ యూనిట్ 4, వీర్కో, మెట్రో కం తదితర పరిశ్రమలను వారు ప్రత్యేకంగా పర్యటిం చి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇటు జిన్నారం రాయ ని చెరువు అయిన, అటు గడ్డపోతారం అయ్యమ్మ చెరువు అయినా, కాజిపల్లి ప్రాంతంలో విచ్చలవిడిగా కాలుష్యపు వ్యర్థ జలాల పారబోత అంశాలైన పరిశ్రమలు పై భాగంలో ఉండడం కింది భాగంలో చెరువులు కుంటలు గ్రామాలు చోటు చేసుకోవడంతో కాలుష్యపు సమస్యను శాశ్వత పరిష్కారాలు చూపించాల్సిందే అంటూ ఆయా ప్రాంతాల వారు డిమాండ్ చేస్తున్నారు.

మత్స్య సంపదకు చేటు..

ఈ ప్రాంతంలో అన్ని రకాల పరిశ్రమలకు తోడు రసాయన పరిశ్రమలు సింహ భాగంలో ఉండడంతో చెరువులు, కుంటలు కాలుష్యానికి గురి కావడం పరిపాటిగా మారింది. దీంతో చెరువు ల్లోని చేపలు పెద్ద ఎత్తున మృత్యువాత పడుతున్నాయి. ఇటీవలే ఓ చెరువులో చేపలు మృత్యువాత పడడంతో.. తెలంగాణ రాష్ట్ర ఫిష్ కార్పొరేషన్ చైర్మెన్ పిట్టల రవీందర్‌కు స్థానిక మత్స్య సోదరులు ఫిర్యాదు కూడా చేశారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని గడ్డపోతారం, జిన్నారం ప్రాంతాల్లో ఆయన ప్రత్యేకంగా చెరువులు పరిశీలించి కాలుష్యపు జలాలు చెరువుకుంటలో కలవకుండా ఇటు పరిశ్రమల వర్గాలు అటు పిసిబి ఇరిగేషన్ అధికారులు కట్టడి చర్యలు చేపట్టాల్సిందేనంటూ ఆదేశించారు. కానీ పరిశ్రమల కాలుష్యపు దుశ్చర్య నుంచి శాశ్వత పరిష్కారాలు కావాల్సిందంటూ జిన్నారం మండలం ప్రజానీకం అభిప్రాయపడుతోంది. వర్షాలు పడుతున్న సందర్భంలో కాలుష్య కంపెనీల నుంచి పారిశ్రామిక వ్యర్థ జలాల పారబోత మరింత పెరుగుతుందంటూ జిన్నారం గడ్డపోతారం కాజిపల్లి చెట్ల పోతారం, కిష్టయ్య పల్లి వావిలాల, మాదారం కొడకంచి తదితర గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పీసీబీ అధికారులు ఏం చేస్తున్నారు?

కాలుష్యం హద్దులు దాటి వెలువడుతున్నా.. దానిని కట్టడి చేయాల్సిన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఏం చేస్తున్నారంటూ పారిశ్రామిక వాడల జనం ప్రశ్నిస్తున్నారు. వర్షం వస్తే వర్షపు జలాలలో కాలుష్యపు జలాలను కలపడం, వాతావ రణాన్ని గాలి కాలుష్యం ద్వారా పరిశ్రమలు విధ్వంసం చేస్తుండడం ఓ రకంగా ఈ ప్రాంత వాసుల ఆరోగ్యం పాలిట శాపంగా మారిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీసీబీ అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు ఉందంటూ పలువురు విమర్శిస్తున్నారు. మండలంలో శాశ్వతంగా కాలుష్యాన్ని నియంత్రించడం కోసం, కుంటలు కాలుష్యం కాటుకు గురి కాకుండా ఉండేందుకు, మత్స్య సంపదను పరిరక్షించేందుకు, ప్రజారోగ్య సంరక్షణకు రామచంద్రపురం కాలుష్య నియంత్రణ మండలి అధికార విభాగం ,ఇరిగేషన్ అధికారులు, మత్స్య శాఖ అధికార యంత్రాంగం, స్థానిక వైద్య యంత్రాంగం పకడ్బందీగా ప్రణాళిక వేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

శాశ్వత చర్యలు అవసరం



కాలుష్య నియంత్రణకు, చెరువు కుంటల పరిరక్షణకు అధికార యంత్రాంగం శాశ్వత పరిష్కారం చూపాలి. సమస్యను పరిష్కరించడంలో పీసీబీ అధికారులు విఫలమవు తున్నారు.

-నర్సింగ్ రావు, గడ్డపోతారం వార్డు మెంబర్

చెరువు, కుంటలను కాపాడాలి



జిన్నారం మండల పరిధిలోని చెరువు కుంటలు కాలుష్యం బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. చెరువు కుంటలు స్వచ్ఛంగా ఉన్నప్పుడే మత్స్యకారులకు అనుకూలంగా ఉండి మత్స్య సంపద పెంపుదలకు కృషి జరుగుతుందన్న విషయం అధికారులు గుర్తించాలి. కాలుష్యానికి కట్టడి చర్యలు లేకుంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు.

-పుట్టి భాస్కర్, మాజీ ఎంపీటీసీ

ఉద్యమ శిఖరం ప్రొఫెసర్ జయశంకర్







నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ ఉద్యమ శిఖరం ప్రొఫెసర్ జయశంకర్ అని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. ఆదివారం జయశంకర్ జయంతి సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహెూన్నత ఉద్యమ శిఖరం అని, తెలంగాణ సిద్ధాంతాన్ని విశ్వ వ్యాప్తి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమస్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అన్నారు. స్థానిక హనుమాన్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జోగిపేట మాజీ మార్కెట్ చైర్మెన్ డిబి నాగభూషణం, కోఆప్షన్ మెంబర్ ఫైజల్, నాయకులు వీరభద్రరావు, వెంకటేశం, మోహన్, మొగులయ్య, మానిక్యం,సంజీవయ్య, ఫైజల్, గోరే, నర్సింలు పాల్గొన్నారు.

జిన్నారం : ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన సేవలు చిరస్మరణీయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం ఎంపీటీసీ వెంకటేశం గౌడ్ అన్నారు. ఆదివారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జిన్నారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగావెంకటేశం గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల కోసం ఆచార్య జయశంకర్ చూపిన మార్గం గొప్పదన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీలం సంజీవ, వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్ యాదవ్, గోకర్ శ్రీధర్ గౌడ్, ఏర్పుల లింగం,కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ పార్టీలు అన్నారు. ఆదివారం జయ శంకర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం కోసం, రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చూపిన బాట మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం, ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, రైల్వే మెంబర్ షేక్ ఫరీద్,మహ్మద్ యూసుఫ్, గోపాల్, షరీఫ్ పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో ఘనంగా బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం

- పాల్గొన్న ఎమ్మెల్సీ సురభి వాణిదేవి



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. రామచంద్రాపురం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. నిరుపేద బ్రాహ్మణుల అభ్యున్నతికి తాను కృషి చేస్తానన్నారు. బ్రాహ్మణులు అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అందరూ కలిసికట్టుగా ఉంటే బ్రాహ్మణ అభివృద్ధి మరియు సమస్యలు పరిష్కరించుకో గలుగుతామన్నారు. పేదరికంలో ఉంటూ చదువుకోవాలనుకునే విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దేవాల యంలో బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణ సంఘం సభ్యులు ఎమ్మెల్సీ సురభిని ఘనంగా సన్మానించారు. సమ్మేళనంలో పలువురు విద్యార్థులు చేపట్టిన కళా ప్రదర్శన అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు రామారావు దేశ్‌పాండే, రామచంద్రాపురం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దళిత ద్రోహి : కాటా శ్రీనివాస్ గౌడ్

- కేసీఆర్ దిష్టిబొమ్మకు శవ యాత్ర



నవతెలంగాణ-జిన్నారం

సీఎం కేసీఆర్ దళిత ద్రోహి' అని పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. మండల కేంద్రమైన జిన్నారంలో ఆదివారం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కేసీఆర్ దిష్టిబొమ్మకు పాడే కట్టి శవయాత్ర ఊరేగింపు చేపట్టారు. అనంతరం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ముందుగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి దళిత కుటుంబాల అందరికీ న్యాయం జరగాలని కోరుతూ రాస్తారోకో, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. జిన్నారం మండలంలోని 955 దళిత కుటుంబాలకి దళితబంధు దకాల్సిందే అని డిమాండ్ చేశారు. మండలంలో 955 కుటుంబాలు ఉంటే బీఆర్ఎస్ నాయకుల అనుచరులకు చెందిన 152 కుటుంబాలకే దళితబంధు ఇవ్వడం బాధాకరమన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు దక్కే వరకు పల్లె పల్లెలో ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సోలకపల్లి సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం గుమ్మడిదల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డె కృష్ణ, నర్సింగ్ రావు, ఎంపీటీసీలు సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ డ్రయినేజీ నీరు లీకేజీ అయి.. కాలనీలు బురదమయం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని తారా కళాశాల ప్రాంగ ణం సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ డ్రయినేజీ నీరు లీకేజీ అయి.. సమీపంలోని డ్రైవర్స్ కాలనీ, కోర్టు పోలీస్ అమరవీరుల కాలనీ ల్లోని రోడ్ల మీదకు మురుగు నీరు చేరి రాకపోకలు తీవ్ర ఇబ్బం దులు తలెత్తుతున్నాయి. దీనికితోడు మురుగు నీటి నిల్వతో దోమలు ప్రబలి రోగాల బారిన పడే అవకాశముండడంతో.. ఆయా కాలనీల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డ్రయినేజీ నీరు రోడ్ల మీదకి రాకుండా చర్యలు చేపట్టాలని కాలనీ వాసులతో కలిసి ఫోరమ్ ఫర్ బెటర్ సం గారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర డిమాండ్ చేశారు. వారితోపాటు కాలనీవాసులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేలాది మంది అభిమానుల సమక్షంలో 'విష్ణు' దశదినకర్మ





నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పెద్ద కుమారుడు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి దశదినకర్మను పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో గూడెం కుటుంబ సభ్యులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు చిత్రపటానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కుటుంబ సభ్యులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గంలో పాటు వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన జిఎంఆర్ అభిమానులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, స్నేహితులు, సన్నిహితులు విష్ణువర్ధన్ రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించారు. విష్ణుతో తమకున్న అనుబంధాన్ని స్మరించుకుంటు కన్నీటి పర్యంతమయ్యారు. యువ నాయకుడిగా ఎదుగుతున్న క్రమంలో మృతి చెందడం పట్ల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటు మనసున్న మహారాజుగా పేరుందిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి పుత్రశోకం కలగడం అత్యంత బాధాకరమని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వంద మందికి పైగా జిఎంఆర్ అభిమానులు, ప్రజాప్రతినిధులు అవయవ దానం అంగీకరిస్తూ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ, నందీశ్వర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరవీరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర



నవతెలంగాణ-కొండాపూర్

కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గౌడ సంఘం భవనంలో జిన్నారం రామాగౌడ్ అధ్యక్షతన అమరవీరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర సభను ఆదివారం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.ఆశన్న గౌడ్ మాట్లాడుతూ.. కల్లుగీత వృత్తి రక్షణ, సామాజిక చైతన్యం కోసం పోరాడిన మహనీయులను గుర్తుచేస్తూ అగస్టు 2 బొల్లగాని పుల్లయ్య 35వ వర్ధంతి నుంచి 18న సర్వాయి పాపన్న 373వ జయంతి వరకు సామాజిక చైతన్య యాత్రను 'అమరుల యాదిలో' పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా సభలు,సమావేశాలు జరిపి అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికితెలుపుతా మన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక, సేవా కార్య కార్యక్రమాలు, హెల్త్ క్యాంప్, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో గౌడ సోదరులు కల్లుగీత కార్మికులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనం, సేఫ్టీ మోకులు ఇవ్వాలన్నారు. బీసీ కుల వృత్తిదారులకు ఇస్తామన్న లక్ష రూపాయలు గీత కార్మికులందరికీ ఇవ్వాలని, కల్లుగీత కార్మిక సంక్షేమం కోసం బడ్జెట్లో రూ.5000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకపోతే సెప్టెంబర్‌లో ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈనెల 18న బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 373 వజయంతి సందర్భంగా సంగారెడ్డిలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని.. ఉదయం 9 గంటలకు ఐబీ నుంచి ర్యాలీ ప్రారంభమై జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. రమేష్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్ గౌడ్, శివరాం గౌడ్, కుమార్ గౌడ్, కొండాపూర్ గీతాపార శ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జిన్నారం దుర్గ గౌడ్, నాగ్సన్పల్లి కో ఆప్షన్ మెంబర్ శంకర్ గౌడ్, రమేష్‌గౌడ్, విష్ణు గౌడ్, పెంటా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయి గౌడ్, నారాయణ గౌడ్, బిచ్చగౌడ్ మల్లాగౌడ్, కృష్ణ గౌడ్, సందీప్‌గౌడ్, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తాం

టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్



నవతెలంగాణ-మెదక్

జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తామని టిఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్‌తో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనతోనే సిద్ధిస్తుందని తెలంగాణ ప్రజానీకాన్ని చైతన్యవంతం చేసే తరుణంలో వ్యూహాత్మకంగా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉధృతం చేసిన తీరు మరువలేమన్నారు. జయశంకర్ ఆశయాలను ఆకాంక్షలను ఉద్యోగులుగా ముందుకు తీసుకుపోతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, జిల్లా ఉపాధ్యక్షులు మంగ మనోహర్, ఎండి ఫజలుద్దీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పాముకాటుతో ఉపాధి హామీ కూలీ మృతి

చిన్నఘణపూర్ శివారులో ఘటన



నవతెలంగాణ-కొల్చారం

పాముకాటుతో ఉపాధి హామీ కూలీ మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం చిన్నఘణపూర్ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నఘణపూర్ గ్రామానికి చెందిన కురుమ కొమురయ్య (46) పాము కాటుతో మృతి చెందాడు. ఉదయం ఉపాధి హామీ పథకంలో కూలీగా పనిచేసేందుకు గ్రామ శివారులో ఉన్న గిరిజన తండాలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కల పక్కన ఉన్న గడ్డిని తొలగిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పాము కాటు వేసింది. విషయం తెలుసుకున్న పక్కనే ఉన్న కూలీలు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు సఘటన స్థలానికి చేరుకుని మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో కొమురయ్య మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ ఇందిరా ప్రియదర్శిని ఓదార్చి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు..

పాపన్నపేట ముదిరాజ్ యువజన సంఘం కమిటీ ఎంపిక



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండల యువజన సంఘం మండల అధ్యక్షుడిగా కుర్తివాడకు చెందిన పుట్టి కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని మంజీరా గార్డెన్లో జరిగిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో మహిళ యువజన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుర్తివాడ కిరణ్, ఉపాధ్యక్షులుగా బాచారం గణేష్, నీరుడి మల్లేశం, ప్రధాన కార్యదర్శులుగాగా బాచారం గ్రామానికి చెందిన కర్రెల వెంకటేశం, యూసుఫ్ పేట చామంతుల కిరణ్, కార్యదర్శులుగా నరసింహులు, లక్ష్మణ్, మల్లేశం, రొడ్డ రాజు, పుట్టల మల్లేశం నరేష్‌లను ఎన్నుకున్నారు. ఈ మేరకు నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణకు, మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాళ్ళాకల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళాకల్‌లో ఆదివారం గ్రామ దేవతలకు బోనాల ఉత్సవాలను సర్పంచ్ నత్తి మల్లేష్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే గ్రామంలో గ్రామ దేవతలకు మహిళలు బోనాలను సమర్పించారు. గ్రామంలో ఘటం ఊరేగింపును గ్రామ ప్రజలు సర్పంచ్ మల్లేష్‌ముదిరాజ్ ఉపసర్పంచ్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. అక్కడ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వార్డు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా వ్యవసాయ అధికారిగా గోవిందు



నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా వ్యవసాయ అధికారిగా మేకల గోవిందు బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని వ్యవసాయ కమిషనర్ కార్యాలయం నుంచి మెదక్ జిల్లాకు బదిలీపై రావడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారిగా ఇప్పటి వరకు పనిచేసిన ఆశాకుమారి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా నూతన జిల్లా వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టిన గోవిందు మాట్లాడుతూ పంట మార్పిడితో రైతులకు అధిక లాభాలు వస్తాయని, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి జిల్లాను వ్యవసాయ రంగంలో వివిధ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు



నవ తెలంగాణ-సర్పాపూర్

నియోజకవర్గానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి తమకు సూచించినట్లు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజు రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో సయ్యద్ అల్తాఫ్, మల్లేష్, మజీద్, సాదక్, మహేష్, నవీన్ నాయక్, మోహన్ నాయక్, ఉన్నారు.

డయాగ్నస్టిక్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-కొల్చారం

వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భవాని డయాగ్నస్టిక్ సెంటరును ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్, సర్పంచ్ బండి సుజాత రమేష్‌లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంజుల మాట్లాడుతూ నిర్వాహకులు మధుసూదన్ రావు నేతృత్వంలో పరిసర గ్రామాలకు అందుబాటులో పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తక్కువ ధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులను కోరారు. అనంతరం ఎంపీపీ, సర్పంచ్‌లను నిర్వాహకులు మధుసూదన్ రావు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంపల్లి గౌరీశంకర్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సంతోష్ రావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ వంజరి మల్లేశం, ఏఎంసి డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ రవి గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ మోత్కు మల్లేశం, సాయ గౌడ్, దుర్గేష్ గౌడ్, ల్యాబ్ ఇన్చార్జ్ ప్రతాప్ కుమార్ గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనాథ్, నరసింహ రెడ్డి, సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతితో విషాదఛాయలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) :

ప్రజాగాయకుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ (గుమ్మడి విఠల్‌రావ్) ఆదివారం ఆకస్మిక మృతితో ఆయన స్వగ్రామం తూప్రాన్‌లో విషాధ ఛాయలు అలుముకున్నాయి. తూప్రాన్‌లో జన్మించి పీపుల్స్‌వార్‌లో చేరి అండర్‌గ్రౌండ్‌లో జీవితం గడిపి జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతలు సాధించి తూప్రాన్‌కు పేరు తీసుకువచ్చిన గద్దర్ మృతి తీరనిలోటును మిగిల్చింది. గద్దర్ అలియాస్ గుమ్మడి విఠల్ 1949లో తూప్రాన్ గ్రామానికి చెందిన గుమ్మడి శేషయ్య, గుమ్మడి లచ్చుమ్మలకు జన్మించారు. తూప్రాన్‌లో విద్యాభ్యాసం జరిగింది. అనంతరం ఆయన పీపుల్స్‌వార్ పార్టీలో చేరి అండర్ గ్రౌండ్‌కు వెల్లారు. ఆయనకు 1975లో కెనెరా బ్యాంకులో ఉద్యోగం వచ్చింది. ఒక సంవత్సరం పాటు పనిచేసిన గద్దర్ ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక అన్యాయంపై ఎదిరించాలనే లక్ష్యంతో ఉద్యమాలవైపు వెళ్లారు. ఆయన పాడిన పాటలతో ప్రజలు ఆకర్శితులై ఎంతో మంది ఉద్యమంలో చేరిన సంఘటనలు ఉన్నాయి. అనంతరం ఆయన ఉద్యమాల నుంచి ప్రజా జీవితంలోకి వచ్చి జననాట్య మండలిని ఏర్పాటు చేసి ప్రజా యుద్ధనౌకగా మారి పాటలతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. 1997లో గద్దర్‌పై కాల్పులు జరపడంతో ఒక బుల్లెట్ వెన్నుపూసలో ఉండిపోయింది. దాంతో ఆయన బుల్లెట్‌పై అనేక సార్లు పాటల రూపంలో పాడారు. గత నెల రోజుల క్రితం తూప్రాన్‌కు వచ్చిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌పై గజ్వేల్ నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయనకు పోలీసులు రక్షణ కల్పించాలంటూ వినతిని కూడా చేశారు. ఇంతలోనే గద్దర్ మృతి చెందారనే వార్త వినడంతో తూప్రాన్‌లో ప్రజలు ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు. తూప్రాన్‌లో పుట్టి పెరిగిన గద్దర్ తాను పుట్టిన గ్రామానికి ఏదైనా చేయాలనే లక్ష్యంతో తూప్రాన్ పెద్ద చెరువు నీటితో కళకళలాడాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రం రాక ముందే తూప్రాన్ పెద్ద చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి ప్రభుత్వంతో కొట్లాడి నీటి సరాఫరా చేయించారు. అలాంటి గద్దర్ మృతి చెందడం తూప్రాన్ ప్రజలకే కాక రాష్ట్ర ప్రజలకు తీరని లోటు.

నవతెలంగాణ-నార్సింగి : ప్రజా యుద్ధ నౌక, ప్రజా గాయకుడు మృతి తీరని లోటని, ఆయన మృతి వార్త తనను ఎంతో కలిచి వేసిందని మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు ఈరప్ప యాదగిరి యాదవ్ తెలిపారు. తన విద్యార్థి దశలో గద్దర్ పాటలకు, సిద్ధాంతానికి ఆకర్షితమై గద్దర్‌తో పాటు ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నానని, ఆయన తనకు గురువు లాంటి వారని, ఆయన మరణ వార్తతో చాలా బాధపడుతున్నానన్నారు. గద్దర్ జీవితం అంతా ప్రజా పోరాటాలకు అంకితం చేశారని, ఆయన లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని యాదగిరి యాదవ్ కోరారు.

ఉనకపొట్టు డంప్‌గా మారిన యావాపూర్ క్రీడా ప్రాంగణం

కిరాయి ఇస్తున్నామంటున్న యజమానులు





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో కోట్ల రూపాయలను వెచ్చించి గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తుంది. కానీ అలాంటి క్రీడా ప్రాంగణాలను సర్పంచ్‌ల నిర్లక్ష్యం మూలంగా క్రీడా ప్రాంగణాలు అలంకార ప్రాయంగా మారుతున్నాయి. తూప్రాన్ మండలం యావాపూర్‌లో మాత్రం ఏకంగా ఉనక డంపింగ్ చేసుకునే ప్రాంతంగా తయారైంది. డంప్ ఎందుకు చేస్తున్నారని యువకులు అడిగితే కిరాయి ఇస్తున్నామని డంపింగ్ చేసే వారు తెలుపుతున్నట్లు యువకులు తెలుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం ఏర్పాటు చేస్తున్న క్రీడా ప్రాంగణాలు ఉనక డంపింగ్ చేసుకునే స్థలాలుగా మారడం ఏంటని గ్రామ యువకులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సర్పంచ్ అధికారులు స్పందించి ఉనక డంపింగ్‌ను తొలగించి యువతకు క్రీడలకు సహకరించాలని యావాపూర్ గ్రామ యువకులు కోరుతున్నారు.

ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-మెదక్

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఆదివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ తన జీవితాంతం కష్టపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. జయశంకర్ ఆశయాల సాధనకు చిత్తశుద్ధితో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సూచనలు, సలహాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, నాయకులు కిషన్, నాగేష్, జుబేర్, రమేష్, మహేష్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ సమీపంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను గ్రామ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సార్ జీవితాంతం కష్టపడ్డారని తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. జయశంకర్ ఆశయాల సాధనకు చిత్తశుద్ధితో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సూచనలు సలహాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగరాజు, మాజీ సర్పంచ్ తిరుమల గౌడ్, యూత్ అధ్యక్షులు మావురం రాజు, అబ్దుల్ అజీజ్, రంజిత్ గౌడ్, రాములు గౌడ్, సదాశివలింగం, సిద్ధరాం రెడ్డి, ఆకుల మహేష్, లక్ష్మీ నర్సింలు, నాయిని వెంకటేశం, రాజేందర్ గౌడ్, రామస్వామి, బాబు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-టేక్మాల్

తన జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ ఏర్పాటుకు అంకితం చేసిన మహనీయులు ఆచార్య జయశంకర్ అని మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప కీర్తించారు. ఆచార్య జయశంకర్ సార్ 89వ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా టేక్మాల్ చౌరస్తాలో ఆచార్య జయశంకర్ విగ్రహానికి మండల నాయకులలో కలసి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ మాజీ ఎంపీటీసీ సిద్ధన్న నాయి కోటి భాస్కర్ ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ శ్రీధర్ రెడ్డి మహేందర్ యాదయ్య కొండి శీను మల్లికా అశోక్ ఉప్పరి సాయిలు సత్యనారాయణ సత్యం బాబా వసీం వసంత్ కిషన్ సాయిలు నాగరాజు యాదగిరి జక్కుల ప్రభాకర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల ఏర్పాటుతో గ్రామస్థుల సంబరాలు





నవతెలంగాణ-పాపన్నపేట : కొత్తగా ఏర్పడిన గ్రామాలలో ఆదివారం సంబరాలు చేసుకున్నారు. మండల పరిధిలోని కందిపల్లి, జయపురం, తమ్మాయి పల్లి, శిరి పల్లి, గ్రామస్తులు గ్రామంలోని గ్రామ ప్రజలు టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లింపేట సర్పంచ్ బాపు రెడ్డి. కే నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని శౌకత్ పల్లి గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ప్రకటించడంతో ఆదివారం మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, గ్రామ సర్పంచ్ చంద్రవర్ధిని, గ్రామస్తుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీసిద్ధ రాములు, సర్పంచుల పోరం అధ్యక్షులు అమరసేనా రెడ్డి మాట్లాడుతూ ఎన్నో రోజుల నుంచి కంటున్న కలలు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కృషితో నెరవేరిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తాండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో అనేక అభివృద్ధి పనులతో పాటు మండల అభివృద్ధికి కృషి చేస్తూ అహర్నిశలు పాటుపడుతూ తాండాలను గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి మండల ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని శౌకత్ పల్లి గ్రామ ప్రజలు ఏకగ్రీవ తీర్మానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు మంజుల, చల్మెడ ఎంపిటిసి బాల్రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మంగిలి పల్లి యాదగిరి, సూరా రాములు, రెడ్డి శెట్టి రవీందర్, మాడావత్ రాజు నాయక్, పత్రి, భాస్కర్, రవి నాయక్, కర్ణాకర్ రెడ్డి, నరేష్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

దివంగత ఏమెల్యే సోలిపేట 3వ వర్ధంతి



నవతెలంగాణ-నార్సింగి

దివంగత దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే సోలిపేట రామలింగా రెడ్డి 3వ వర్ధంతి సంతాప సభను ఏ.ఎం.సి వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నార్సింగి పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దివంగత ఎమ్మెల్యే సతీమణి సోలిపేట సుజాత, కుమారుడు సోలిపేట సతీష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంతాప సభలో రామలింగా రెడ్డి, ఇటీవల మృతి చెందిన తోర్యా నాయక్, ఆయన కుమారుడి ఆత్మలకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో సుజాత, సతీష్, జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వక్తలు రామలింగా రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని, ఆయన మరణించి 3 సంవత్సరాలలోనూ అది స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా రామలింగారెడ్డితో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రామలింగా రెడ్డి వామపక్షాలతో ఉద్యమంలో ఉన్నప్పటి, విలేఖరిగా గడిపిన జీవితం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొనడం, ఎమ్మెల్యేగా గడిపిన జీవితాన్ని నెమరు వేసుకున్నారు. లింగా రెడ్డి జీవితాంతం బడుగు బలహీనర్గాలకు, పేద ప్రజల శ్రేయస్సు కోసమే తపన పడ్డారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడు సోలిపేట కుటుంబానికి తోడుంటారన్నారు. ఈ సందర్భంగా సోలిపేట సుజాత మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారం తమ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉంటుందని, తమ రాజకీయ జీవితానికి ఆయన సహకారం ఉంటుందని నమ్ముతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సోలిపేట సుజాత, సతీష్‌లతో పాటు నార్సింగి జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి, ఎంపిపి సబిత రవీందర్, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, రైతు సహకార సంఘం అధ్యక్షుడు యెన్నం రామలింగా రెడ్డి, పీ.ఏ.సి.ఎస్ చైర్మన్ శంకర్ గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, వార్డు సభ్యులు ఫరీద్, జీవన్, గణేష్, నాయకులు రాజశేఖర్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.



పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన జెడ్పీటీసీ





నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని శంకాపూర్ గ్రామంలో వైస్ ఎంపీపీ సుజాత శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి, ఎంపిపి సబిత రవీందర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. గ్రామంలోని ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చిలో జెడ్.పీ నిధులతో వేయించిన బోరు ఉద్ఘాటన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపిపి, వైస్ ఎంపిపిలు మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, జెడ్పీటీసీ చైర్ పర్సన్ హేమలత గౌడ్‌ల సహకారంతో బోర్ వేయించి మోటారు బిగించడం జరిగిందన్నారు. గతంలో చర్చి ప్రహరీ గోడ నిర్మాణం చేయించారన్నారు. శంకాపూర్ గ్రామానికి పద్మా దేవేందర్ రెడ్డి చొరవ తో 85 యూనిట్ల దళిత బంధు మంజూరు చేయడం జరిగిందన్నారు. దాదాపు 95 శాతం దళితులకు పథకం మంజూరు చేసి శంకాపూర్ గ్రామాన్ని నియోజకవర్గానికే ఆదర్శంగా నిలిపాలని ఎమ్మెల్యే ఆశయమన్నారు. చర్చిలో పాస్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో అతిథులకు సన్మానం చేశారు. చర్చి పరిసరాలలో మొక్కలను నాటారు. అనంతరం గ్రామంలోని ఒకటవ వార్డులో రూ. 5లక్షలతో నిర్మించనున్న మురుగు కాలువకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపిపి, వైస్ ఎంపిపితో పాటు శంకాపూర్ గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్, నార్సింగి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, చిన్న శంకరంపేట మండల అధ్యక్షుడు పట్లూరి రాజు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు యాదగౌడ్ కన్నుమూత



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన సీపీఐ సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు జీడి యాద గౌడ్ రాత్రి 11:30 గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దాదాపు సంవత్సరం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఆయన అంత్యక్రియలలో సీపీఐ కమ్యూనిస్టు పార్టీరాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు కొత్త బస్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగారి నాగభూషణం, ఏఐటీయూసీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్ మాట్లాడుతూ జీడి యాద గౌడ్ మరణం పట్ల పార్టీ తీవ్రంగా నష్టపోయిందన్నారు, యాద గౌడ్ దాదాపు 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ పేద ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. పేద ప్రజల కోసం భూమి కోసం ఇల్లు లేని నిరుపేదల కోసం ఇండ్ల కోసం, బీడీ కార్మికుల కోసం, ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పి నందం, ఏఐటీయూసీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు, బైలుపాటి గణేష్ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కే పార్వతి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, టి. ఏసుమని, ఎఐటీయుసీ జిల్లా సహాయ కార్యదర్శి, బి సంతోష దళిత హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా కార్యదర్శి, ఎండి అజీజ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి , అయ్యవారు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలో మంజీరా గార్డెన్‌లో ఆదివారం పాపన్నపేట మండల ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం ముదిరాజ్ సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ముదిరాజ్ కమ్యూనిటీ స్థితిగతులు, రాజకీయ ప్రాధాన్యత, ముదిరాజ్ హక్కుల సాధన, రాజకీయ భవిష్యత్తు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ముదిరాజ్ యువజన సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాజీ ఎంపీపీ, మండల పరిధిలో ఉన్న సర్పంచులు, ఎంపీటీసీలు, ఏడుపాయల డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లను సన్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్యలు మాట్లాడుతూ ముదిరాజులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ ఉపాధ్యక్షులు నీరుడి సత్యనారాయణ, బూడిమే సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మల్లంపేట నర్సింలు, మాజీ ఎంపీపీ పవిత్ర దుర్గయ్య, సీతానగరం సర్పంచ్ ఆశయ్య, కుర్తివాడ సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్, తుమ్మలపల్లి సర్పంచ్ సుధాకర్, దౌలాపూర్ సర్పంచ్ పార్వతి అంజయ్య, ఎంపీటీసీలు బాచారం గణేశ్ , మాజీ ఎంపీటీసీలు రమణ, నారాయణ, ఏడుపాయల డైరెక్టర్లు నీరుడి సిద్ధిరాములు, సాయిలు, దొడ్లే మనోహర్, గ్రామ కమిటీల బాధ్యులు, యువజన కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

మా ఎమ్మెల్యే కేసీఆరే

ఇతరులకు కేటాయిస్తే మూకుమ్మడి రాజీనామాలు

గజ్వేల్ నుంచి కేసీఆరే పోటీ చేయాలి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆరే పోటీలో ఉండాలని లేకుంటే ఆయన కుటుంబ సభ్యులు ఎవరు ఉన్నా తాము పనిచేస్తామని లేదంటే ఇతరులకు ఇస్తే మాత్రం పార్టీలో పనిచేయలేమని తెలంగాణ ఉద్యమ నాయకుడు జిల్లా యువత ఉపాధ్యక్షులు మాలోతు మంగ్యానాయక్ పేర్కొన్నారు. ఆదివారం మనోహరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నుంచి కేసీఆర్ మాత్రమే పోటీలో ఉండాలని తెలిపారు. గజ్వేల్ స్థానాన్ని ఇతరులకు కేటాయిస్తే తామంతా మూకుమ్మడిగా పార్టీ నుంచి వెళ్లిపోతామని పేర్కొన్నారు. గజ్వేల్‌లో ఎవరు గెలిస్తే ఆ పార్టీయే రాష్ట్రంలో అధికారంలో ఉంటుందని గజ్వేల్‌కు ఒక పేరుందని అలాంటి స్థానానికి కేసీఆర్ లేదా ఆయన కుటుంబ సభ్యులు ఎవరైనా పోటీలో ఉన్నా తామంతా కలిసి పనిచేస్తామన్నారు. గత యాభై ఏండ్లలో జరగని అభివృద్ధి సీఎం కేసీఆర్ రావడంతోనే సాధ్యమైందని తెలిపారు. నియోజక వర్గానికి ఎలక్షన్‌రెడ్డి, ర్యాకల శేఖర్‌గౌడ్, మడుపు భూంరెడ్డి పొన్నాల రఘుపతిరావ్‌లలో ఎవరినైనా తమకు ఇంచార్జ్‌లుగా నియమించాలని ఆయన కోరారు. పార్టీలో ఉన్న సీనియర్ నాయకులను గుర్తించి వారికి బాధ్యతలను అప్పగించాలని ఆయన కోరారు. తాము తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఓయులో గెల్లు శ్రీనివాస్‌తో కలిసి పనిచేశామని రబ్బర్ బుల్లెట్ తగిలి ఆసుపత్రిలో చికిత్సలు తీసుకున్నామని ఆయన గుర్తు చేశారు. గజ్వేల్‌లో కేసీఆర్ తప్ప ఇతరులు ఎవరైనా పోటీలో ఉంటే ఉద్యమకారులు ఎవరు సహకరించరని తామంతా పార్టీ నుంచి వెళ్లిపోతామని మంగ్యానాయక్ తెలిపారు.

అర్హులైన లబ్ధిదారులకు దళిత బంధు ఇవ్వాలి



- సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య

నవతెలంగాణ-కొండపాక: అర్హులైన వారందరికీ దళిత బంధు ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నరసయ్య అన్నారు. కమిటీ ఆధ్వర్యంలో విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ సీఐటీయూ ప్రజా సంఘాల కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత బంధు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి దళిత కుటుంబానికి పథకాన్ని అందిస్తామని ప్రభుత్వం నమ్మకం కల్పించాలన్నారు. దళిత బందులో ఎంపిక కాని వాళ్ళందరూ ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని రాజకీయ దృష్టితో కాకుండా లబ్ధిదారులందరికీ ఇవ్వాలన్నారు. దళిత కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి రూ. 10 లక్షల సాయం అందిస్తున్న పథకంలో రాజకీయ జోక్యాలకు తావు లేకుండా అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో దళిత సంఘాలతో దళితులతో ఆందోళన చేయాల్సి వస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐటీయూ మండల నాయకులు పొట్టోల్ల నరహరి భోగి సాయికుమార్ నర్మెట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

గద్దర్ మరణం సమాజానికి తీరనిలోటు



నవతెలంగాణ-జగదేవపూర్

గద్దర్ మరణం సమాజానికి తీరని లోటని రాష్ట్ర బీసీ ఏ కులాల పరిరక్షణ సమితి ఉపాధ్యక్షుడు, రజక సంఘం మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్ అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర బీసీ ఏ కులాల పరిరక్షణ సమితి ఉపాధ్యక్షుడు, రజక సంఘం మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్ ఆదివారం మాట్లాడుతూ గద్దర్ ప్రజాయుద్ధ నౌకగా ఉద్యమాలకు ఊపిరి పోసి ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడిన యోధుడన్నారు. బూర్జువా సామ్రాజ్య వాదులు జరిపిన కాల్పులకు అజేయుడై పేదల ఆయుస్సు పోసుకొని మళ్లీ ప్రజల కోసం ఉద్యమాలు చేశాడన్నారు. శరీరంలో తూటాలు ఉన్నప్పటికీ కొన ఊపిరి ఉన్నంత వరకు తనఆట, పాటతో ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ పీడిత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. భౌతికంగా ఆయన పేద ప్రజల ఉద్యమాల మధ్య లేకపోయినా తన పాట, మాటలతో అణగారిన వర్గాల మధ్య ఎప్పుడు ఉంటాడన్నారు. గద్దరన్నకు జోహార్లు.. గద్దరన్న అమరహే అని అంటూ నినాదాలు చేశారు.

ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

















నవతెలంగాణ-సిద్దిపేట

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గ్యాదారి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రమ్ రెడ్డి లు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, నరేష్, నగేష్, శశిధర్, రఘురామకృష్ణ, వెంకటేష్, రామ్మోహన్, శ్రీనివాస్, విజయభాస్కర్, ఆంజనేయులు, రాజు, నదీమ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కవుల ఆధ్వర్యంలో...

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆదివారం సిద్దిపేటలో ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి సిద్దిపేట కవులు ఉండ్రాళ్ళ రాజేశం, బస్వ రాజ్ కుమార్, కోణం పర్శరాములు, యాడవరం చంద్రకాంత్ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం కొరకు ప్రతిక్షణం పోరాటం చేసిన మహనీయులు ఆచార్య జయశంకర్ బాటలో నేటి సమాజం నడవాలన్నారు.

ముస్తాబాద్ చౌరస్తాలో..

తెలంగాణా ఉద్యమ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వెన్నెల సాహితీ సంగమం కార్యవర్గ సభ్యులు ముస్తాబాద్ చౌరస్తాలోని జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు వంగర నర్సింహారెడ్డి, ప్రధానకార్యదర్శి పర్కపెల్లి యాదగిరి, అశోక్, రాజు, కొండి మల్లారెడ్డి, కాముని సుధాకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి, నియోజవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రావణ్, రొడ్డ మల్లేశం, మండలంలోని అయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మద్దూరు, దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో గ్రంథాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి సర్పంచ్ కంఠరెడ్డి జనార్ధన్ రెడ్డి పూలమాలయ నివాళులర్పించారు. అదేవిధంగా దూల్మిట్ట మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి గ్రామస్తులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకుడు బేజాడి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బూరుగు నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ నీల బాలకృష్ణ,చేర్యాల మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్ కృష్ణ,ఉపాధ్యాయులు రాజమౌళి,ఎస్ఎంసి చైర్మన్ చెన్నూరు రాజు,గ్రామస్తులు బాబు, కార్తీక్ రెడ్డి, సుర్వ అశోక్, లింగం, సాయి, కొంగరి రాజు, వెంకట్,రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం పద్మనాభుని పల్లి గ్రామంలో ఆదివారం తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ పితామహుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు సాగర్, స్వామి చరణ్ మాట్లడుతూ తెలంగాణ సమాజం మూలాన్ని మర్చిపోయిందని గుర్తు చేశారు.జయశంకర్ కలలుగన్న తెలంగాణను సాధించేందుకు పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రొఫెసర్ జయ శంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి చరణ్, ప్రవీణ్ ,నవీన్, శ్రీనివాస్, కనకరాజు, బొమ్మ స్వామి, శ్రీధర్ ,సందీప్, మండల ప్రవీణ్, నవీన్, నందు, తదితరులు ఉన్నారు

నవతెలంగాణ-గజ్వేల్

జయశంకర్ సార్ జయంతిని టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ కార్యాలయంలో జోన్ కన్వీనర్ సుంచు నరేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ బెల్దే రాజులు,జోన్ కన్వీనర్ సుంచు నరేందర్, కో కన్వీనర్ విద్యా సాగర్‌లు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రధాత, తెలంగాణ ఉద్యమంలో మరపురాని వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్ప బలం రాష్ట్ర సాధనకు చేసిన నిర్విరామ కృషి అజరామరం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పర్వతం నర్సయ్య, పిల్లి రాములు, జగదేవపూర్ మండల అధ్యక్షులు, నేతి శంకర్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు, దౌల్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి మాచపురం యాదయ్య, జిల్లా కౌన్సిలర్లు పంబాల ఎల్లయ్య, జల్లెల శ్రీనివాస్, కటుకం రాజయ్య, సీనియర్ నాయకులు సత్యనారాయణ, మధుసూదన్, ఉపాధ్యాయులు కృష్ణ శ్రీనివాస్, మీనయ్య, మల్లేశం, వరప్రసాద్, ప్రభాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ....

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వాప్నికుడు స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్ బీసీ కులాల ఐక్యవేదిక జేఏసీ నాయకులు గాడి పల్లి భాస్కర్, కామెళ్ళ ఐలయ్య మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి జయశంకర్ సార్ ఎంతో కృషి చేశారని వారు గుర్తు చేశారు. సారు చూపిన స్ఫూర్తితో బీసీ కులాల ఐక్యవేదిక ముందుకు తీసుకుపోతామన్నారు. రానున్న కాలంలో బీసీల ఐక్యతను మరింత చాటుతామని అదే విధంగా గజ్వేల్ లో జయశంకర్ సార్ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామన్నారు. బీసీ కులాల ఐక్యవేదిక కు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని వారు పేర్కొన్నారు. పార్టీలకతీతంగా జయశంకర్ జయంతి నిర్వహించామని వారు చెప్పారు.

అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే రసమయి అబద్ధం

- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అగ్రహం
- అబద్ధపు వాఖ్యలను నిరసిస్తూ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-బెజ్జంకి

మానకొండూర్ నియోజకవర్గంలో కొనసాగని గురుకుల పాఠశాలలను కొనసాగుతున్నాయంటూ, ఇల్లంతకుంట మండలం సోమారంపేట గ్రామ సర్పంచ్ ఆనంద రెడ్డికి ఎల్ఓసీ అందించామని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసెంబ్లీ సాక్షిగా అబద్ధపు వాఖ్యలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. అదివారం మండల కేంద్రంలోని రైతు ఎండ్లబండి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురుకుల పాఠశాలలపై చేసిన అబద్ధపు వాఖ్యలను నిరసిస్తూ రసమయి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ యూత్ కాంగ్రెస్ రీసేర్చ్ విభాగం చైర్మన్, జిల్లాధికార ప్రతినిధి పొతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత తొమ్మిదేళ్లుగా నియోజకవర్గ ప్రజలను మభ్యపెడుతూనే ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాలం వెళ్లదీస్తున్నారన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని అయా మండలాల్లోని గురుకుల పాఠశాలలు వసతుల్లేక ఇతర నియోజకవర్గాలకు తరలిపోయాయని అసహనం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కోసం చేసిన అప్పులు భరించలేక సోమారంపేట సర్పంచ్ ఆనంద రెడ్డి అత్మహత్య చేసుకుని మృతి చెందితే ఎల్ఓసీ అందజేసానని చట్టసభలో ఎమ్మెల్యే రసమయి అబద్ధపు వాఖ్యలు చేయడం, ఎమ్మెల్యే ఎల్ఓసీ అందజేయలేదని మృతుని కుమారుడు సోషల్ మీడియా వేదికగా అవేదన వ్యక్తం చేయడం ఎమ్మెల్యే వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా మృతి చెందిన సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచి చిత్తశుద్ధిని చాటుకోవాలని సూచించారు. నాయకులు శానగొండ



శ్రావణ్ కుమార్, రోడ్డ మల్లేశం, ముక్కెర కొమురయ్య, బండిపల్లి రాజు, కొంకటి రాములు, దోనె వెంకటేశ్వర్ రావు, చిలివేరు రాజిరెడ్డి, రెడ్డి రామకృష్ణ రెడ్డి, శీలం నర్సయ్య, జెట్టి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సోలిపేట రామలింగారెడ్డికి నివాళి

నవతెలంగాణ-మిరుదొడ్డి



దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామ లింగారెడ్డి వర్ధంతిని బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గంలోని తొగుట, మిరుదొడ్డి, అక్బర్ పేట-భూంపల్లి, దుబ్బాక మండలాల్లో సోలిపేట రామలింగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చిట్టాపూర్ గ్రామంలోని సోలిపేట రామలింగారెడ్డి విగ్రహానికి దుబ్బాక నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు రామలింగారెడ్డి సతీమణి సుజాత, తనయుడు సతీష్ రెడ్డితో కలిసి విగ్రహానికి గజమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడు రామలింగారెడ్డి అని కొనియాడారు. రామలింగారెడ్డి బ్రతికున్నంత కాలం విద్యార్థి నాయకుడిగా, జర్నలిస్టుగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, రాజకీయ నాయకుడిగా ప్రజలకు సేవ చేసేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. రామలింగారెడ్డి భౌతికంగా లేకపోయినప్పటికీ దుబ్బాక నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడన్నారు. రామలింగారెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఆశ స్వామి రమేష్ పంతులు పర్సకి కృష్ణ మల్లారెడ్డి సిద్ధి భూపతి గౌడ్ బాపురెడ్డి శ్రీనివాస్ గౌడ్ సోమేశ్వర్ రెడ్డి బోయ శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ నరేష్ పాల్గొన్నారు.

స్వచ్ఛ నంగునూరు సాధించే కార్యక్రమమే రుతుప్రేమ



- అందరూ భాగస్వాములై కార్యక్రమం విజయవంతం చేయాలి
- నంగునూరు మండల టెలి కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-నంగునూరు

'స్వచ్ఛ నంగునూరు సాధించే కార్యక్రమమే రుతుప్రేమ. మన కుటుంబంలోని మహిళా సభ్యుల ఆరోగ్యానికి సాయం, సేవ అందించే కార్యక్రమంగా భావించాలి. అందరూ భాగస్వాములై ఈ కార్యక్రమం విజయవంతం చేయాలి' అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. నంగునూరు మండల ప్రజాప్రతినిధులు, జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, డీపీఓ దేవకి, పర్యావరణ ప్రేమికురాలు డాక్టర్ శాంతి, మండల, గ్రామ అధికారులు, సిబ్బందితో కలిసి 325 మందితో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటికే సిద్దిపేట అర్బన్, రూరల్, నారాయణరావుపేట, చిన్నకోడూరు పూర్తయినట్లు ఇక సోమవారం నుంచి నంగునూరు మండలంలో రుతుప్రేమ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. వారం రోజుల్లో మండలాన్ని పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు మండల, గ్రామ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరమన్నారు. క్షేత్రస్థాయిలో అధికార సిబ్బంది సహకారాన్ని అందించాలని కోరారు. మహిళల ఆరోగ్యం కాపాడటమే కాకుండా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, మహిళల డబ్బు ఆదా చేసిన వారమవుతామని వివరించారు. రుతుప్రేమ ద్వారా మహిళ ఆరోగ్యం కాపాడటంతో పాటు స్వచ్ఛ గ్రామాన్ని చేసుకోవచ్చునని తెలిపారు. మన రాష్ట్రం కానప్పటికీ బెంగళూరు నుంచి మట్టి మీద ప్రేమతో సామాజిక బాధ్యతతో కృషి చేస్తున్న పర్యావరణ ప్రేమికురాలు డాక్టర్ శాంతి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ ఈ వారమే రుతుప్రేమ సొసైటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం సూర్యాపేట మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్ల బృందం సిద్దిపేటకు రానున్నదని, సిద్దిపేట స్వచ్ఛబడితో పాటు నంగునూరు మండలం అక్కెనపల్లిలో జరిగే రుతుప్రేమ కార్యక్రమంలో హాజరవుతారని తెలిపారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని హుస్నాబాద్‌కు చెందిన 1988 ఎస్ఎస్సి సి బ్యాచ్ , అంతకపేటకు చెందిన 1999 ఎస్-ఎస్‌సికి చెందిన స్నేహితులు అందరూ ఆదివారం వేరువేరుగా హుస్నాబాద్‌లో స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న మాట్లాడుతూ చిన్ననాడు స్నేహం 50 ఏళ్లు పైబడ్డ ఒకరికి ఒకరికి తోడుగా నిలుస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ స్నేహంతో నేటికీ ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే వినియోగదారుల ఫోరం మాజీ డైరెక్టర్ వడ్డేపల్లి వెంకటరమణ, ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకుడు గంగిశెట్టి మహేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అయితే శ్రీధర్, బండారి రామనారాయణ, పామర రవీందర్‌తో పాటు స్నేహితులు పాల్గొన్నారు.

రాజిరెడ్డి మృతి బాధాకరం

- రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గోసాన్ పల్లి గ్రామానికి చెందిన అక్క రాజిరెడ్డి(32) ఇటీవల మృతి చెందారు. ఆకారం గ్రామంలోని జడ్పీహెచ్ హైస్కూల్లో చదువుకున్న 2005-06 బ్యాచ్ చిన్ననాటి మిత్రులు ఈ విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా 2005-06 బ్యాచ్ మిత్రులు మాట్లాడుతూ తమ చిన్ననాటి స్నేహితులు అక్క రాజి రెడ్డి మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. అంతక ముందు ఆయనతో



స్కూల్లో చదువుకున్న చిన్ననాటి జ్ఞపకాలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో చిన్న నాటి మిత్రులు దేవిరెడ్డి, జనార్దన్, క్రాంతి, సాగర్,వేణు షాదుల్, దాసు,భార్గవ్ పాల్గొన్నారు

స్నేహితుడికి ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

స్నేహితుల దినోత్సవం రోజు వ్యాపారం ప్రారంభించిన స్నేహితుడిని తోటి స్నేహితులు సన్మానించారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్డు గీత భవన్ యజమాని యోగి టిఫిన్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్య మిత్రులంతా కలిసి స్నేహితుల దినోత్సవం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. యోగిని శాలువాతో సన్మానం చేసి, గత స్మృతులను గుర్తుచేసుకున్నారు.వారు మాట్లాడుతూ దేవుడిచ్చిన గొప్ప వరం స్నేహం అన్నారు.కష్టాల్లో సంతోషంలో భుజం తట్టి నిలబడే నిస్వార్థ మొదటివ్యక్తి స్నేహితుడేనని పేర్కొన్నారు. బాధలను పంచుకొనీ భరించే వాడు స్నేహితుడని గుర్తు చేశారు.



చిరకాలం తోడు నీడ లా వుండే స్నేహితుడు వుండటం అదృష్టం అని తెలిపారు..మేమంతా ఇప్పటి వరకు కలిసి మెలిసి స్నేహ బాటలో నడుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ అధ్యక్షులు తులసి దాస్, గుంటుకు శ్రీనివాస్, గంగిశెట్టినర్సింలు, మనీ కృష్ణ,కిరణ్ కుమార్, చారి, సంతోష్, యాదగిరి, పాండు,రవి, పాల్గొన్నారు.

పదో తరగతి స్నేహితులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో కొద్దిరోజుల క్రితం దోమ హజంజీర్ మృతి చెందారు. కాగా ఆదివారం పదవ తరగతి స్నేహితురాలు భర్త జహంగీర్ మృతి చెందగా పదవ స్నేహితులు భాగ్య, తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి రూ.38500 ల ఆర్థిక సహాయం అందించారు. జహంగీర్ మరణం కుటుంబానికి తీరని లోటని తెలిపారు.

రోటరీ క్లబ్ యట్రాక్టివ్ చైర్మన్‌గా చంటి

నవతెలంగాణ-కొండపాక

రోటరీక్లబ్ యట్రాక్టివ్ చైర్మన్‌గా కుకునూరుపల్లి కి చెందిన చంటిని నియమించారు. గజ్వేల్ రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా అసిస్టెంట్ గవర్నర్‌గా సేవలందించిన చంటికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల యట్రాక్టివ్ చైర్మన్‌గా నియమించారు. తనకు పదవి ఇచ్చిన రోటరీ క్లబ్ గవర్నర్‌కు చంటి కృతజ్ఞతలు తెలిపారు.



బరసాలకు హాజరైన ఏఎంసీ చైర్మన్, వైస్ ఎంపీపీ



నవతెలంగాణ-తొగుట

మండలం లోని కాన్గల్ గ్రామానికి ముడికే స్వామి యాదవ్ కుమారుని బరసాలకు శనివారం రాత్రి ఏఎంసీ చైర్మన్ దోమల కొమురయ్య, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,సర్పంచ్ ప్రేమల చంద్ర రెడ్డి హాజరై బాబును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో సత్యం చారి, షఫీ, నాగిరెడ్డి, నాయకులు హను మంత్ రెడ్డి, ప్రశాంత్, బ్రహ్మానంద రెడ్డి, బుచ్చిరెడ్డి, నాగరాజు గౌడ్,స్వామి, రవి, కరుణాకర్, కనకయ్య, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

దౌల్తాబాద్‌లో సోలిపేట మూడో వర్ధంతి

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని దివంగత నేత దుబ్బాక అభివృద్ధి ప్రదత పేదల గుండె చప్పుడు, దుబ్బాక శాసన సభ్యులు సోలిపేట రామలింగారెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దౌల్తాబాద్ మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు భానుప్రసాద్, గౌడుగుపల్లి గ్రామ వర్క్ పెర్సడెంట్ దుర్గని రాజు, దుబ్బాక



యూవజన కార్యదర్శి సాయి కుమార్ గౌడ్, సీనియర్ నాయకుడు నర్సింలు బి ర్ యస్ అనిల్ సుమన్ పాల్గొన్నారు.

స్నేహితురాలికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2000-01 సంవత్సరంలో తమతో చదువుకున్న స్నేహి తురాలు ఆర్థిక కష్టాలతో ఉండడంతో తోటి పదవ తరగతి పూర్వ విద్యార్థులు స్నేహితురాలి కుటుంబానికి రూ.26,500 ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా తమతో చదువుతున్న లింగాపూర్ గ్రామానికి చెందిన రాజేశ్వరి ఇటీవల అనారోగ్య కారణాల వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతో, ఆమెకు ఆర్థిక సాయం చేయాలని పూర్వ విద్యార్థులు అందరూ అనుకోని, అందరు కలిసి రూ.26,500 రాజేశ్వరికి అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మద్దూరు దూల్మిట్ట ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, పూర్వ విద్యార్థులు దర్శనం కరుణాకర్, ఆకుల సరిత, తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు కాదు దళారుల బంధు

- సర్పంచ్, ఎంపీపీల దిష్టిబొమ్మల దహనం



నవతెలంగాణ-కొండపాక

దళిత బంధు కాదు ఇది దళారుల బంధు అంటూ నినాదాలు చేస్తూ అంకిరెడ్డి పల్లి గాగ్రామ దళితులు ఆరోపించారు. దళిత బంధు పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో అనుచరులకే ప్రాధాన్యం ఇచ్చారంటూ మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో దళితులు గ్రామ సర్పంచ్, ఎంపీపీల దిష్టిబొమ్మలను ఆదివారం గ్రామంలో ఊరేగించి పంచాయతీ కార్యాలయం వద్ద దహనం చేశారు. అంకిరెడ్డిపల్లి గ్రామానికి ఎనిమిది దళిత బంధు మంజూరయ్యాయి. 8 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి పెట్టారు. ఈ విషయం బయటపడడంతో గ్రామానికి చెందిన పలువురు దళితులు ఆగ్రహం చెందారు. గుట్టు చప్పుడు కాకుండా గ్రామ ప్రజాప్రతినిధులు వారికి ఇష్టం వచ్చిన వారిని ఎంపిక చేశారంటూ నిరసన వ్యక్తం చేస్తూ పలువురు దళితులు సర్పంచ్, ఎంపీపీ దిష్టిబొమ్మలను గ్రామంలో ఊరేగించి దహనం చేశారు. అర్హులైన వారిని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

23 వరకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాల్లో ఈ నెల 23వ తేది వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. గాలికుంటు, లంపీ స్కీన్ వ్యాది నివారణకు ముందస్తుగా పశువులకు టీకాలు పంపిణీ చేస్తామన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు ఎల్లంపల్లిలో టీకాలు వేస్తామని, పశువుల యాజమానులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి గ్రామానికి చెందిన మల్కి సాయవ్వకు మంజూరైన రూ.28 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ ఆదివారం అందజేశారు.

బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శిగా మహేందర్



నవతెలంగాణ-గజ్వేల్

బహుజన్ సమాజ్ పార్టీ గజ్వెల్ నియోజకవర్గ అధ్యక్షులు గూడూరి కరుణాకర్ ఆధ్వర్యంలో కోట మహేందర్‌ను నియోజకవర్గ కార్యదర్శిగా నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాటికెలా ఓం ప్రకాష్, నియోజకవర్గ ఇంచార్జి కొండనొల్ల నరేష్, మరో నియోజకవర్గ కార్యదర్శి కోతోజు వినోద్, నియోజవర్గ ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం, ప్రధాన కార్యదర్శి కనుగులా రమణకార్, మెంబర్ల ఆశని కనకప్రసాద్, జోడిమెతల నవీన్, ఇతర మండల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనాల అమలు చేయాలి



నవతెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చెల్లారపు తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కొండపాకలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. పంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నరసయ్య తదితరులు మాట్లాడారు.

కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడి కొడుకు బారసాలకు హాజరైన శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-తొగుట

కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కొడుకు భారాలకు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. శనివారం రాత్రి మండలంలోని కాన్గల్ గ్రామానికి చెంది న కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ముడికే స్వామి యాదవ్ కొడుకు బరసాలకు హాజరై బాబును ఆశీర్వదించారు. ఎంపీపీ లతా నరేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు అక్కం స్వామి, జైపాల్ రెడ్డి,ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి రేపాక తిరుపతి, గ్రామ కమిటీ అధ్య క్షులు భూపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి,మరుపల్లి స్వామి గౌడ్, ఎలేందర్ రెడ్డి, నాగరాజు, మండల ఉపాధ్య క్షులు చిక్కుడు ఉప్పలయ్య, వెంకట్ రెడ్డి, మాజీఎంపీటీసీ సత్తయ్య అంజిరెడ్డి, నాయిని వెంకటయ్య ఉన్నారు.

పేదల పెన్నిది సోలిపేట



నవతెలంగాణ- దౌల్తాబాద్

దివంగత దుబ్బాక మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి మూడవ వర్ధంతికి ఆదివారం దుబ్బాక మండల పరిధిలోని చిట్టాపూర్‌లో దౌల్తాబాద్ బీఆర్ఎస్ మండల యువజన నాయకులు నర్రా రాజేందర్ హాజరయ్యారు. అనంతరం దౌల్తాబాద్‌లో ఆయన మాట్లాడుతూ సోలిపేట రామలింగారెడ్డి ముమ్మాటికి ప్రజల పక్షపాతని ఆయన గుర్తు చేశారు.

33వ రోజుకు చేరుకున్న గ్రామ పంచాయతీ సమ్మె



నవ తెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 33వ రోజుకు చేరుకుంది. శుక్రవారం గజ్వేల్ ఐటీసీ కార్యాలయం వద్ద గజ్వేల్ మండలం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో సీఐటీయూ సిద్దిపేట జిల్లా నాయకులు వెంకటచారి మాట్లాడారు. నిత్యం గ్రామాలలో కార్మికులు చెత్తాచెదారం మలినాలు ఎత్తిపోస్తున్నారన్నారు గత నెల రోజుల నుండి కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ సమస్యలు పరిష్కరించాలని జీతాలు పెంచాలని అడుగుతుంటే జీతాలు పెంచాలంటే ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు అధిక శాతం అట్టడుగు వర్గాల వారే అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి యూనియన్ నాయకులను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహాలక్ష్మి బెజగామ స్వామి, నాంపల్లి నాగరాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-గజ్వేల్

స్నేహానికన్న మిన్నా.. లోకాన ఏదీ లేదని పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ అన్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1985 నుండి 1990 వరకు 6 వ తరగతి నుండి 10 తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు గజ్వేల్ మండలం రిమ్మనగూడలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మయ సమావేశం నిర్వహించారు. ముందుగా సరస్వతి అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి, అధ్యాపకులను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ మాట్లాడుతూ గత 33 సంవత్సరాల క్రితం అందరం కలుసుకొని చదువుకొని ఇప్పుడు అందరం ఒకే వేదిక మీదికి వచ్చి కలుసుకోవడం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ స్నేహ బంధాన్ని వీడవద్దని అన్నారు. అధ్యాపకులు వెంకట రాములు శర్మ,ఆంజనేయులు, జగదేవపూర్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ మాట్లాడుతూ స్నేహబంధం గొప్పదని చిన్ననాడు కలిసి చదువుకున్న విద్యార్థులు జీవితంలో స్థిరపడి స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించిన అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రవాస భారతీయుడు పేర్ల రమేష్,మాజీ సర్పంచ్ ఎల్లయ్య, వెంకటరెడ్డి, కాశీనాథ్,బుద్ధ రాములు,విలాస్, కవితా రెడ్డి,పద్మ, వాణి,అరుణ, రాణి,పి పద్మ,మహిపాల్ రెడ్డి, హరిప్రసన్న రెడ్డి, కిషోర్, వెంకటేశం, శేఖర్, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, ఈశ్వరయ్య, తిరుపతి రెడ్డి, నర్సింలు, కృష్ణ, వినోద్ రెడ్డి, కృష్ణచారి, వెంకట్ రాజు, అలీ రజాక్, బుద్ధ వెంకటేశం, కరీం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరణం జీర్ణించుకోలేనిది





నవతెలంగాణ- మిరు దొడ్డి, గజ్వేల్

ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరణం జీర్ణించుకోలేనిదని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ అన్నారు. ఆయన మరణ వార్త విని షాక్‌కు గురయ్యామని తెలిపారు. ఢిల్లీ ఎర్రకోట సాక్షిగా గద్దరన్నకు డీబీఎఫ్ నివాళులర్పించిందన్నారు. మెతుక సీమలో దళిత కుటుంబంలో పుట్టి తన ఆట పాటలతో ప్రపంచ గుర్తింపు సాధించాడన్నారు. నాటి చంద్రబాబు ప్రభుత్వం తూటాలతో చంపేందుకు ప్రయత్నించిన సమయంలో ప్రజాయుద్ధ పాటకు చావులేదని ప్రపంచం చాటి చెప్పిందని గుర్తు చేశారు. ఇంజనీరింగ్ చదివి విప్లవోద్యమ సాంస్కృతిక సైనికుడిగా మారి కొట్లామందిని చైతన్యం చేశాడన్నారు. తెలంగాణ సాధన పోరాటంలో మడప తిప్పకుండా పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా అంటూ పాట రాసి వేల సభలలో తెలంగాణ రాష్ట్ర సాధన చారిత్రక అవసరమని వెలుగెత్తి చాటడాన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం సామాజిక తెలంగాణ కోసం ఉద్యమించాడన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని ప్రతి సభలో చూపుతూ దళిత పిడిత ప్రజల బతుకులు మార్చే గ్రంథమని నమ్మి అందరూ ఆచరించాలని పిలుపునిచ్చాడన్నారు. ఇటీవల ఉమ్మడి మెదక్ జిల్లాలోని బేగంపేట, నర్సంపల్లి, కాళ్లకల్‌లలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో అతి దగ్గరగా ఉన్న గుర్తులు మరువలేనివన్నారు. ఇటీవల గజ్వేల్ నుండి పోటీ చేస్తానని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. సమాజ మార్పే, దళిత బహుజనులకు రాజ్యాధికారం సాధన గద్దరన్నకు నిజమైన నివాళులన్నారు.

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్లో జయశంకర్ జయంతి



నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వాప్నికుడు స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఈరోజు గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి పాలనలో తెలంగాణకు జరిగిన నష్టాలను కష్టాలను వివరిస్తూ, తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షలను, ప్రజల్లో ఉద్యమ భావజాలాన్ని ప్రొ. జయశంకర్ ప్రపంచమంతాట రగిలించారని ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. జయశంకర్ స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగించి, మొక్కవోని దీక్షతో సాహసోపేత పోరాటం చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. జయశంకర్ సార్ ఆశించినట్లుగానే స్వయంపాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వారు చూపిన బాటలోనే బంగారు తెలంగాణగా రూపుదిద్దుకుంటున్నదాని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి పాటుపడుతూ, సకల జనుల అభ్యున్నతిని సాధిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రొ. జయశంకర్ కలను సాకారం చేస్తున్నదని వారి యాధిలోనే యావత్తు దేశానికి ఒక రోల్ మోడల్గా రాష్ట్రం నిలిచిందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మార్కెట్ సిబ్బంది నాగరాజు, ఆంజనేయులు, కల్పన, నాగులు ఉన్నారు.

క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



నవతెలంగాణ-సిద్దిపేట

స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు లింగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ముక్క రమేష్‌తో కలిసి మాట్లాడుతూ అన్ని బంధాల కంటే స్నేహబందం గొప్పదన్నారు. ఆపదలో అదుకున్నవాడే నిజమైన స్నేహితుడన్నారు. పిడికెడు అటుకులు తెచ్చిన బాల్య స్నేహితునికి శ్రీకృష్ణుడు సిరిసంపదలు ఇచ్చాడని గుర్తు చేశారు. సమావేశంలో కోశాధికారి మహిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కల్లెపల్లి శ్రీనివాస్, మద్దుల రవీందర్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్, శ్రీకాంత్, కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

మరణానంతరం పార్థివదేహం దానం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని నల్లరాల్లవాడకు చెందిన న్యాయవాది సావుల రాజమౌళి తన మరణానంతరం సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలకు పార్థివదేహాన్ని ఇచ్చేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించినట్లు తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం నాయకులు తెలిపారు. మరణానంతరం పార్థివదేహాలను ఇచ్చేందుకు ముందుకు వచ్చి పలువురికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోయ్యడ కొమురయ్య, జిల్లా శాఖ అధ్యక్షులు బూట్ల రాజమల్లయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి కానుగుల మోహన్ అంగీకార పత్రాలను రాజమౌళి కుటుంబ సభ్యులకు అందజేశారు.

32వ రోజుకు చేరిన జీపీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-నంగునూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా జేఏసీ నాయకురాలు దేవులపల్లి బాల నరసవ్వ డిమాండ్ చేశారు. ఆదివారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 32వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకురాలు దేవులపల్లి బాల్ నరసవ్వ రాజమౌళి, మండల ఉపాధ్యక్షుడు పిల్లి రవీందర్, కనకవ్వ, ఇప్పల రాజశేఖర్, అంకని పరశురాములు, నర్సింలు, సుధాకర్, మన్నె యాదవ్వ, అనిత, కలవ్వ దేవవ్వ, బాల్ నరసవ్వ, రేణవ్వ, దాసరి కనకవ్వ, శేఖర్, మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

అన్ని పార్టీలో పట్టు విడుపులు

- అసంతృప్తులను అధిగమించాలన్న అధిష్టానం
- మూడోసారి జెండా పాతాలని బీఆర్ఎస్
- విభేదాలు వీడి పట్టు కోసం కాంగ్రెస్
- ప్రజల్లో ఉంటున్న సీపీఐ(ఎం)
- కార్యకర్తలను పోగు చేసుకుంటున్న బీజేపీ



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని పార్టీలో అసంతృప్తులు, అంతర్గత విభేదాలు నెలకొన్నాయి. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో అంతర్గత విభేదాలు, అసంతృప్తులను పూర్తిస్థాయిలో దూరం చేసేందుకు అధికార పార్టీ కొన్ని ఎత్తుగడలతో ముందుకు వెళుతోంది. కాంగ్రెస్‌లో ఉన్న విభేదాలు, అంతర్గత కుమ్ములాటలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. కాంగ్రెస్ అసెంబ్లీ టికెట్ ఇద్దరు ముగ్గురు ఆశిస్తున్నారు. సీపీఎం ప్రజల పక్షాన నిలబడి నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తోంది. సీపీఎంతో పాటు అనుబంధ సంఘాలు ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తోంది. బీజేపీకి నియోజకవర్గంలో పెద్ద ప్రభావం లేకున్నా అధిష్టానం సూచించిన కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నారు. నియోజకవర్గస్థాయిలో ముఖ్య నేతలు లేకపోవడం బీజేపీకి బలహీనమైన పాయింట్ అని చెప్పాలి. బీఎస్పీ, వైయస్సార్సీపి ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో గజ్వేల్, ములుగు, వర్గల్, జగదేపూర్, తూప్రాన్, మనోరాబాద్, మర్కుక్, కొండపాక, కుకునూరుపల్లి మండలాలు ఉన్నాయి. భారత రాష్ట్ర సమితి పార్టీకి బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ ఒకటి రెండు వర్గాలకే పదవులు దక్కుతున్నాయని అసంతృప్తి ఉంది. ఇందులో నుంచే పుట్టింది బీసీ కులాల ఐక్యవేదిక కమిటీ గట్టి పునాది వేస్తోంది. భారత రాష్ట్ర సమితి పార్టీలో ఉన్న ముఖ్యమైన కార్యకర్తలు నాయకులు ఈ ఐక్యవేదికలో న్యాయకత్వం వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గలో మంత్రి హరీష్ రావు నాయకుల, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలో పార్టీ పనితీరుపై ఎప్పటికప్పుడు దృష్టి పెడుతున్నారు. పార్టీ ఎంత బలంగా ఉందో విభేదాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. దీని అధిగమించేందుకు మంత్రి హరీశ్‌రావు తనదైన స్టైల్‌లో అసంతృప్తులను బలహీనం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతూ గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న సీనియర్ నాయకులు మాదాటి జస్వంత్ రెడ్డి ఆయన సైతం గ్రామాల్లో పాదయాత్రలు, రాహుల్‌గాంధీ జోడోయాత్ర నిర్వహించారు. సీనియర్ నాయకులను పార్టీ కార్యకర్తలు మాత్రం పట్టించుకోవడం లేదని చెప్పాలి. మరో నాయకుడు శ్రీకాంత్ రావు సైతం టికెట్ ఆశిస్తున్నారు.

ప్రజ్ఞాపూర్‌లో..

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో భారత రాష్ట్ర సమితి పార్టీలో విభేదాలు ఉన్నాయి. మున్సిపల్ పాలకవర్గం పూర్తిస్థాయిలో అధికార పార్టీకి చెందినవారు ఉన్నారు. ఇటీవల మున్సిపల్ చైర్మన్ రాజమౌళిపై అవిశ్వాసం పెట్టారు. చైర్మన్ తన పట్టుదలతో కౌన్సిల్ సభ్యులందరినీ తన వైపు తిప్పుకున్నారు. కౌన్సిల్ సభ్యుల మధ్య మనస్పర్ధలు యధావిధంగా ఉన్నాయి. గజ్వేల్ మండలంలో సైతం ఇదే స్థాయిలో ప్రజా ప్రతినిధుల మధ్య విభేదాలు పైకి కనిపించకుండా ఉన్నాయి. కాంగ్రెస్, బీజేపీల బలం ఇక్కడ అంతంతగానే ఉన్నాయి. అప్పుడప్పుడు ప్రజా సమస్యలపై స్పందిస్తున్నాయి.

మర్కుకులో..

సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం ఉన్న మర్కుకు మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది. అంతే బలహీనతలు కూడా ఉన్నాయి. మండల ప్రజా ప్రతినిధి మధ్య సమన్వయం లేదు. వచ్చే ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఉన్నప్పటికీ వారిని పార్టీ నాయకత్వం పెద్దగా పట్టించుకోవడం లేదు. మండలంలో అప్పుడప్పుడు కొన్ని కార్యక్రమాలకే కాంగ్రెస్ పార్టీ పరిమితమైంది. తెలంగాణ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టడంలో విఫలమైంది. సీపీఎం తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజా సమస్యలపై మండలంలో పోరాటాలు సాగిస్తోంది. బీజేపీ, బీఎస్పీ అంతంతగానే ఉన్నాయి.

జగదేవపూర్‌లో..

జగదేవపూర్ మండల వ్యాప్తంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, సీపీఐ, సీపీఎం తమ ఉనికిని చాటుకొనే ప్రయత్నం చేస్తున్నాయి. గత ఎన్నికల్లో బీజేపీకి జగదేవపూర్ మండలంలో పట్టు లేకపోయినా బీజేవైఎం ప్రభావంతో కొంతవరకు పట్టు సాధించేందుకు ప్రయత్నం చేస్తోంది. బీఆర్ఎస్ గత ఎన్నికల్లో మంచి కృషి చేసింది. గ్రామాలత్లో నాయకులు, కార్యకర్తలను చురుకుగా పార్టీ కార్యక్రమంలో పాల్గొనే విధంగా చేస్తోంది. ఈ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మధ్య కొంత అసంతృప్తి ఉంది. కాంగ్రెస్ తదైన శైలిలో దూసుకుపోతున్నది. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాత నాయకులను కలుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. సీపీఎం కార్మికులకు, కర్షకులు అండగా ఉంటూ ఉనికిని చాటుకుంటోంది. ఆశ కార్యకర్తలు, సఫాయి కార్మికులకు, బీఆర్ఏలకు అండగా ఉంటూ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. సీపీఐ కూడా ప్రజల పక్షాన పోరాటం చేస్తోంది. బీఎస్పీ పార్టీ కూడా ఈమధ్య కాలంలోనే తన ప్రభావాన్ని చూపిస్తోంది.

కొండపాకలో..

ఉమ్మడి కొండపాక మండలంలో అధికార బీఆర్ఎస్ గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారింది. రాబోయే జనరల్ ఎలక్షన్‌లో ఇదే పరిస్థితి కొనసాగితే బీఆర్ఎస్ ఓటు బ్యాంకు తగ్గే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉందనే చెప్పాలి. మండలంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రచారం ప్రారంభించారు. బీజేపీ అంతంతగా ఉంది. సీపీఎం, అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాటం సాగిస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్, గ్రామపంచాయతీ సమ్మె ఇతర సమస్యలపై ప్రజా పోరాటాలు సాగిస్తున్నారు. గతంలో కొండపాక మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవి సీపీఎంకే ఉండేది.

ములుగులో..

ములుగు మండలంలో సీపీఎం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రైతులు, కార్మికుల తరపున పోరాటాలు సాగిస్తుంది. బీజేపీ పరిస్థితి అంతంతగానే ఉన్నది. ములుగు మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఉన్నప్పటికీ ప్రజలను తమ వైపు తిప్పుకోవడంలో విఫలమయ్యారు. బీఆర్ఎస్ పార్టీ దూసుకుపోతుంది. సీఎం స్నేహితుడైన జహంగీర్, అంజిరెడ్డి మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ కోసం పని చేస్తున్నారు.

వర్గల్‌లో..

వర్గల్ మండలంలె బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నప్పటికీ కొంత అంతర్గత విభేదాలు ఉన్నాయి. దళిత బంధు, బీసీబంధు ఎంపిక జాబితాల్లో అర్హులు లబ్ధి పొందలేదు. మనస్పర్ధలు ఉన్నప్పటికీ అందరూ కలిసిగట్టుగా ముందుకు సాగాలనేది పార్టీ నేతల ఉద్దేశం. కాంగ్రెస్ పార్టీకి కొంత క్యాడర్ ఉన్నది. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి వర్గల్‌కు చెందిన వ్యక్తి కావడంతో మండల వ్యాప్తంగా క్యాడర్ ఉన్నది. నర్సారెడ్డి కుమార్తె ఆంక్షశారెడ్డి కొంత చురుకుగా జనాల్లోకి వెళ్లడంతో యువత కొంతమంది కాంగ్రెస్‌పై ఆసక్తి చూపుతున్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లు, జూనియర్ల మధ్య కొంత విభేదాలు ఉన్నాయి. బీజేపీ మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాలకే పరిమితమైంది. వైయస్సార్ తెలంగాణ పార్టీకి కొంత క్యాడర్ ఉన్నది.

తూప్రాన్‌లో..

ఉమ్మడి తూప్రాన్ మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ బలంగానే ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీదే హవా కొనసాగుతోంది. కాంగ్రెస్ నాయకులు మందాడి జస్వంత్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లోకి వెళ్తున్నారు. నర్సారెడ్డి ఆత్మగౌరవ పాదయాత్ర పేరుతో తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో గడపగడపకు వెళుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టే పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై ఆదరణ పెరుగుతోంది. మనోహరాబాద్ కాళ్లకల్ ముప్పిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉంది. తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో 600 వందల వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, తూప్రాన్‌లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, 50 పడకల ఆసుపత్రి, నూతన మున్సిపల్ భవనం తదితర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండడంతో ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది. పార్టీలో విభేదాలు ఉన్నప్పటికీ పైకి కనిపించడం లేదు. సీపీఎం ప్రజల సమస్యలపై ఉద్యమాలు చేపడుతోంది. పరిశ్రమల్లో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అండగా ఉంటోంది. బీజేపీకి క్యాడర్ ఉన్నప్పటికీ ప్రజల్లో పెద్ద ఆదరణ కనిపించడం లేదు.


ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మర్కుక్



అర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కర్కపట్ల గ్రామం ఆదివారం చోటు చేసుకుంది. మర్కుక్ పోలీసుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన కొట్యాల నర్సింలు(52) కొంత కాలంగా అర్థిక ఇబ్బందులతో మధ్యానికి బానిసైన నర్సింలు కుటుంబ కలహాలతో శనివారం తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగాడు. గమనించి స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే వారు సంఘటనా స్థలానికి చేరుకుని ఆర్వీఎం ఆసుపత్రి తరలించారు. ఆదివారం చిక్సిత పొందుతూ మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు మర్కుక్ ఎస్ఐ డి.శంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


పొర్లు దండాలు పెడుతూ నిరసన



నవతెలంగాణ-తొగుట

పొర్లు దండాలు పెడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మె ఆదివారం 31 వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని పొర్లు దండాలు పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మస్కురి శంకర్, పిట్ల రాములు, నర్సింలు, మల్లయ్య, కనకవ్వ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌కు అశ్రునివాళి



నవతెలంగాణ-సంగారెడ్డి

యుద్ధనౌక ప్రజా గాయకుడు గద్దర్ అకాల మరణానికి నివాళులర్పిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఐబీ వద్ద ఆదివారం క్యాండిల్స్‌తో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బీరయ్య యాదవ్, అనంతయ్య, రాములు, మాణిక్యం, విజయరావ్, రామచందర్, నర్సింగ్ రాజ్, దుర్గాప్రసాద్, వినోద్ కుమార్, లక్ష్మి, ఇమ్మయ్య వేణు, ప్రవీణ్, బాల్రాజ్, లలితా రాణి, పవన్, అశోక్, నాగరాజ్ పాల్గొన్నారు.

పాముకాటుతో గేదె మృతి



నవ తెలంగాణ దౌల్తాబాద్

మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు సున్నపు బుచ్చయ్య పాడి గేదె పొలం వద్ద పాముకాటుతో మృతి చెందింది. దీని విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని తెలిపారు. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తోటి రైతులు విజ్ఞప్తి చేశారు.